



# విజయభాను






విశాఖపట్నం, బుధవారం 12-02-2020 VIJAYABHANU DAILY ★ VISAKHAPATNAM సంపుటి : 43 సంచిక : 134 పేజీలు : 8 వెల : 1 రూపాయి




## వన్‌సైడ్ వార్..
# ప్రజా తీర్పు

- క్రేజీ కేజ్రీవాల్ హ్యాట్రిక్
- ఇది ఢిల్లీ ప్రజల విజయం
- ఎన్నికల్లో దుమ్ముదులిపిన సామాన్యుడి పార్టీ (ఆప్)
- ఆప్ 63.. బీజేపీ 7.. కాంగ్రెస్ 0..
- అసెంబ్లీ రద్దు .. కొలువుతీరనున్న కొత్త ప్రభుత్వం

న్యూఢిల్లీ : అసెంబ్లీ ఎన్నికల్లో ఆమ్ ఆద్మీ పార్టీ విజయాన్ని ఢిల్లీ ప్రజల విజయంగా ఆ పార్టీ కన్వీనర్ అరవింద్ కేజ్రీవాల్ అభివర్ణించారు. ఢిల్లీ ఎన్నికల్లో ఆప్ ఘన విజయం సాధించడంపై కేజ్రీవాల్ స్పందించారు. ఆప్ కేంద్ర కార్యాలయంలో ఆప్ కార్యకర్తలతో కేజ్రీవాల్ మాట్లాడారు. 'భారత్ మాతా కీ జై, ఇక్విలాబ్ జిందాబాద్, వందేమాతరం' అంటూ తన ప్రసంగాన్ని ప్రారంభించిన కేజ్రీవాల్.. ఢిల్లీ ప్రజలకు హ ృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు. ఢిల్లీ ప్రజలు సరికొత్త తీర్పు ఇచ్చారని అన్నారు. దేశంలోనే కొత్త రాజకీయ అధ్యాయం తీసుకొచ్చారని తెలిపారు.

అభివ ృద్ధికే ఢిల్లీ ప్రజలు పట్టం కట్టారని చెప్పారు. మూడోసారి తమ కొడుకుపై నమ్మకం ఉంచి భారీ విజయాన్ని కట్టబెట్టారని వ్యాఖ్యానించారు. ఐ లవ్ యూ ఢిల్లీ అని తన ఆనందాన్ని వ్యక్తం చేశారు. ఇంకా ఆయన మాట్లాడుతూ.. 'ఢిల్లీ ప్రజలకు తక్కువ ధరకే విద్యుత్ అందించాం. విద్య, వైద్యం కోసం చేసిన క ృషి వల్లే ఆప్‌ను ప్రజలు మళ్లీ ఆదరించారు. ఈ రోజు మంగళవారం.. హనుమాన్‌జీ ఢిల్లీ ప్రజలను ఆశీర్వాదించారు. రాబోయే ఐదేళ్లపాటు ప్రజలకు సేవ చేస్తూనే ఉండటానికి హనుమాన్‌జీ మాకు సరైన మార్గాన్ని చూపిస్తూ ఉండాలని ప్రార్థిస్తున్నాము.

ఆప్ గెలుపు కోసం కార్యకర్తలు తీవ్రంగా శ్రమించారు. అందరం కలిసి పనిచేస్తూ ఢిల్లీని సుందర నగరంగా తీర్చిదిద్దుదామ'ని పిలుపునిచ్చారు.

### న్యూఢిల్లీలో కేజ్రీవాల్ విజయం

న్యూఢిల్లీ నియోజకవర్గం నుంచి పోటీ చేసిన ఆప్ అధినేత అరవింద్ కేజ్రీవాల్ భారీ విజయం సాధించారు. బీజేపీ అభ్యర్థిపై 13,508 ఓట్ల మెజారిటీతో ఆయన విజయం సాధించారు. శీలంపూర్‌లో ఆప్ అభ్యర్థి అబ్దుల్ రెహమాన్ విజయం సాధించారు. సంగంవిహార్, దేవ్‌లీలో ఆప్ అభ్యర్థులు మొహనియా, ప్రకాష్‌లు విజయం సాధించారు. ఇక ఢిల్లీ డిప్యూటీ సీఎం మనీష్ సిసోడియా 1288 ఓట్ల వెనుకంజలో ఉన్నారు. ముస్తఫాబాద్‌లో బీజేపీ అభ్యర్థి జగదీష్ ప్రధాన్ విజయం సాధించారు. కల్కాజీలో ఆప్ అభ్యర్థి 2070 ఓట్ల అధిక్యంలో ఉన్నారు.

### కేజ్రీవాల్ అండ్ టీమ్‌కు అభినందనలు

ఢిల్లీ ప్రజలు ఇచ్చిన తీర్పును బీజేపీ గౌరవిస్తుందని ఆ పార్టీ జాతీయ అధ్యక్షుడు జేపీ నడ్డా పేర్కొన్నారు. అదేవిధంగా ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల్లో పార్టీ విజయం కోసం అవిశ్రాంతంగా ప్రనిచేసిన కార్యకర్తలకు, అభిమానులకు హ ృదయపూర్వక క ృతజ్ఞతలు తెలిపారు. ఢిల్లీని అభివ ృద్ధి చేస్తుందనే నమ్మకంతోనే అరవింద్ కేజ్రీవాల్ నాయకత్వంలోని ఆమ్ ఆద్మీ పార్టీకి మరోసారి పట్టం కట్టారన్నారు. ఇక అసెంబ్లీలో ప్రజా సమస్యలు లెవనెత్తుతూ నిర్మాణాత్మక ప్రతిపక్షపాత్రను బీజేపీ తరువాయి 2లో..

### సూపర్బ్ విక్టరీ..
### ఏపీ సీఎం జగన్ మోహన్ రెడ్డి



ఒంటిచేత్తో అటు బీజేపీ ఇటు కాంగ్రెస్‌ను ధీటుగా ఎదుర్కొని కనీవినీ ఎరుగని రీతిలో మరోసారి బంపర్ విక్టరీ సాధించిన అరవింద్ కేజ్రీవాల్ నాయకత్వంలోని ఆమ్ ఆద్మీ పార్టీపై ప్రశంసల వర్షం కురుస్తోంది. తరువాయి 2లో..

## మ్యుటేషన్ సేవలో
# ముందడుగు

- అవినీతికి ఆస్కారం లేని వ్యవస్థ
- ఆటో మ్యుటేషన్ సేవల పోస్టర్ ఆవిష్కరణ
- ఏపీ సీఎం జగన్ మోహన్ రెడ్డి



అమరావతి : ఆంధ్రప్రదేశ్‌లో రెవెన్యూ శాఖ ఆధ్వర్యంలో ఇకపై ఆటో మ్యుటేషన్ సేవలు అమలు కానున్నాయి. ఆటో మ్యుటేషన్ సేవల పోస్టర్‌ను మంగళవారం సచివాలయంలో ఆంధ్రప్రదేశ్ ముఖ్య మంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి, రెవెన్యూ శాఖ మంత్రి పిల్లి సుభాష్ చంద్రబోస్ విడుదల చేశారు. దీంతో భూయాజమాన్య హక్కుల మార్పిడి(మ్యుటేషన్) ప్రక్రియలో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం మరో ముందడుగు వేసినట్టయింది. ప్రస్తుతం ఉన్న పరిస్థితుల్లో రైతులకు చెందిన క్రయ, విక్రయ భూమి వివరాలు రిజిస్ట్రేషన్ చేయబడినప్పటి రెవెన్యూ రికార్డులలో మార్పుల కోసం తహసీల్దారు కార్యాలయం, మీ సేవా కేంద్రాల చుట్టూ తిరగవలసి వచ్చేది. ఈ ప్రక్రియ వల్ల రైతులకు అసౌకర్యం కలుగడమే కాకుండా రెవెన్యూ కార్యాలయాల్లో అవినీతికి ఆస్కారం ఏర్పడింది. ఈ నేపథ్యంలో రిజిస్ట్రేషన్ చేయబడిన భూముల వివరాలు రెవెన్యూ రికార్డులలో సత్వరం మార్చడానికి రాష్ట్ర ప్రభుత్వం ఆటో మ్యుటేషన్ సేవలను అందుబాటులోకి తీసుకోచ్చింది. ఆంధ్ర ప్రదేశ్ భూమి హక్కులు మరియు పట్టాదార్ పాస్‌బుక్ చట్టం- 1971 ను సవరించడం ద్వారా భూ బదలాయింపు వివరాలు రికార్డు చేయడం కోసం రిజిస్ట్రేషన్ శాఖకు చెందిన అధికారులను తాత్కాలిక (ప్రొవిజనల్) తరువాయి 2లో..

## 'దిశ' అమలుకు పాలనా అనుమతులు

- వేధింపుల నిరోధానికి, పర్యవేక్షణకు కమిటీ
- ఉత్తర్వుల జారీ చేసిన రాష్ట్ర హోం శాఖ



అమరావతి: దిశ పథకం అమలుకు పాలనా అనుమతులు ఇస్తూ ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం మంగళవారం ఉత్తర్వులు జారీ చేసింది. రూ.47.93 కోట్ల నిధులను విడుదల చేస్తున్నట్లు పేర్కొంది. ప్రభుత్వం కేటాయించిన నిధులతో దిశ పోలీసు స్టేషన్లు, తరువాయి 2లో..






## 15వ తేదీ నుండి పింఛను కార్డులు పంపిణీ

### జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్‌లో సీఎం జగన్ మోహన్ రెడ్డి



విశాఖపట్నం: ఈ నెల 15వ తేదీ నుండి పింఛను కార్డులు పంపిణీ చేయాలని ముఖ్యమంత్రి వైయస్ జగన్ మోహన్ రెడ్డి జిల్లా కలెక్టర్లను ఆదేశించారు. మంగళవారం జిల్లా కలెక్టర్‌లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా మాట్లాడుతూ రైతు భరోసా, అమ్మ ఒడిలకు అర్హులై పెండింగులో ఉన్న కేసులను వెంటనే పరిశీలించి పరిష్కరించాలన్నారు. స్పందన, రైతు భరోసా, పేదలందరికీ ఇల్లు, కంటివెలుగు , వసతి దీవెన, విద్య దీవెన, నాడు నేడు బియ్యం కార్డులు, మొదలైన విషయాలపై జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ కొత్త పింఛన్లు మంజూరు చేయాలని 17 తేదీ నాటికి విచారణ, 19 నాటికి సామాజిక తనిఖీ చేసి, 24 నాటికి తుది జాబితా తయారు చేయాలన్నారు. అర్హులైన వారికి గ ృహ పట్టా మంజూరు చేయాలన్నారు. ప్రతి ఏడాది 6 లక్షల గ ృహాల నిర్మాణం చేస్తామన్నారు. ఉగాది తరువాత ఇంటి స్థలం లేని నిరుపేద జిల్లాలో ఉండరాదని చెప్పారు.

### జిల్లాలో లే ఔట్లను సిద్ధం చేస్తున్నాం
### జిల్లా కలెక్టర్ వి.వినయ్ చంద్

విశాఖపట్నం నుండి వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్నకలెక్టర్ వి. వినయ్ చంద్ తరువాయి 2లో..

# ఎస్‌ఓఎస్ కాల్‌పై తక్షణ చర్య

### నిందితుడి అరెస్టు .. పోలీసులను అభినందించిన సీఎం జగన్

అమరావతి : దిశ యాప్ ద్వారా ఓ మహిళకు సాయం అందించిన పోలీసులకు ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అభినందనలు తెలిపారు. వివరాల్లోకి వెళితే.. మహిళల భద్రత, దిశ పథకం, దిశ యాప్ అమలు తీరుపై మంగళవారం సీఎం వైఎస్ జగన్ సమీక్ష నిర్వహించారు. ఈ సమీక్షకు ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి నీలం సాహ్ని, డీజీపీ గౌతం సవాంగ్‌తో పాటు పలువురు ఉన్నతాధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా దిశ యాప్ సాధించిన విజయాన్ని గౌతం సవాంగ్ సీఎం వైఎస్ జగన్‌కు వివరించారు. 'విశాఖపట్నం నుంచి విజయవాడ బస్సులో వస్తున్న మహిళను తోటి ప్రయాణికుడు వేధించడంతో బాధితురాలు దిశయాప్ ద్వారా పోలీసులను ఆశ్రయించారు. తెల్లవారుజామున 4.21 గం.కు బాధితురాలి నుంచి ఎస్‌వోఎస్ కాల్ ద్వారా మంగళగిరి దిశ కాల్ సెంటర్‌కు ఫిర్యాదు అందింది. దీంతో కాల్ సెంటర్ సిబ్బంది వెనువెంటనే సమీపంలోని ఎమర్జెన్సీ టీమ్‌కు సమాచారం అందించారు.

కేవలం 5 నిమిషాల్లోనే ఏలూరు సమీపంలో బస్సువద్దకు దిశ టీమ్ చేరుకొని వేధింపులకు పాల్పడిన వ్యక్తిని అదుపులోకి తీసుకున్నారు. ఏలూరు 3వ పట్టణ పోలీస్ స్టేషన్‌లో జీరో ఎఫ్‌ఐఆర్ కేసు నమోదు చేశారు' అని సవాంగ్ సీఎం వైఎస్ జగన్ దృష్టికి తీసుకువచ్చారు. అనంతరం ఈ ఘటనపై సీఎం జగన్ పోలీసులకు అభినందనలు తెలిపారు.

## సెలెక్ట్ కమిటీ నియామకం సాధ్యం కాదు

- ఫైలును తిప్పి పంపిన లెజిస్లేచర్ కార్యదర్శి
- నోటిఫికేషన్ ఇవ్వాల్సిందేనని టీడీపీ ఎమ్మెల్సీల ఒత్తిడి

అమరావతి: వైఎస్ జగన్ ప్రభుత్వం శాసనమండలిలో ప్రతిపాదించిన పాలన వికేంద్రీకరణ బిల్లు, సీఆర్‌డీఏ రద్దు బిల్లుపై సెలెక్ట్ కమిటీ ఏర్పాటు సాధ్యం కాదని మండలి కార్యాలయం తోసిపుచ్చింది. సెలెక్ట్ కమిటీని నియమించాలని చైర్మన్ ఎంఏ షరీఫ్ పంపిన ఫైలును లెజిస్లేచర్ కార్యదర్శి (ఇన్‌చార్జి) పి.బాలకృష్ణమాచార్య వెనక్కు పంపినట్లు విశ్వసనీయంగా తెలిసింది. 154వ నిబంధన కింద సెలెక్ట్ కమిటీ వేయడం చెల్లదని ఆయన ఫైలుపై రాసి పంపినట్లు సమాచారం. దీంతో టీడీపీ ఎమ్మెల్సీలు బుద్దా వెంకన్న, బచ్చుల అర్జునుడు, నాగ జగదీష్, అశోక్‌బాబు లెజిస్లేచర్ కార్యదర్శిని కలిసి సెలెక్ట్ కమిటీకి నోటిఫికేషన్‌ను జారీ చేయాల్సిందిగా ఒత్తిడి తెచ్చారు. చైర్మన్ ఆదేశాలను పాటించాల్సిందేనని మండలిలో విపక్ష నేత యనమల రామకృష్ణుడు కూడా కార్యదర్శిపై ఒత్తిడి తెచ్చినట్లు సమాచారం. నిబంధనలకు విరుద్ధంగా ఉంది కనుకే కమిటీ నియామకం తరువాయి 2లో..




# పాడి రైతులపై నిర్లక్ష్యం చేస్తున్న పాలకులు, ప్రభుత్వాలు

## ఏపి పాడి రైతుల సంఘం ప్రధాన కార్యదర్శి గంగాభవానీ


మాట్లాడుతున్న పాడి రైతుల సంఘం ప్రధాన కార్యదర్శి గంగాభవానీ

నర్సీపట్నం : ప్రభుత్వాలు, పాలకులు పాడి రైతులను నిర్లక్ష్యం చేస్తున్నాయని ఆంధ్రప్రదేశ్ పాడి రైతుల సంఘం ప్రధాన కార్యదర్శి పి.గంగాభవానీ పేర్కొన్నారు. మంగళవారం నర్సీపట్నం రైతు సంఘం కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆమె మాట్లాడారు. దేశాభివృద్ధిలో భాగమై ప్రజలందరికి పౌష్టికాహారాన్ని అందిస్తున్న వారిపై నిర్లక్ష్యం తగదన్నారు. కుటుంబ పోషణలో భాగమైన పశువులలో పాడి రైతు అపూర్వమైన అనుబంధం ఉందన్నారు. పశుపోషణను అవసరమైన అన్ని జాగ్రత్తలు తీసుకుంటారని పేర్కొన్నారు. గత ప్రభుత్వం పాడి రైతులకు చేయూత నివ్వడానికి ప్రవేశపెట్టిన మినీ గోకులాలు పథకంలో షెడ్లు నిర్మించుకున్నా నేటికి బిల్లులు రాక పశుసంవర్ధకశాఖ అధికారులు చుట్టు తిరుగుతూ పాడి రైతులు ప్రదర్శనలు చేస్తున్నారని వాపోయారు. రైతు పెట్టుబడి 10 శాతం మిగిలిన 90 శాతం ప్రభుత్వం ఇస్తుందని ప్రచారం చేసి రైతులను ప్రోత్సహించారన్నారు. ముందు షెడ్లు కడితే వెంటనే బిల్లు ఇస్తానన్న అధికారులు ముఖం చాటేశారని విమర్శించారు. అప్పు తెచ్చి షెడ్లు నిర్మించిన రైతులకు అప్పులే మిగిలాయన్నారు. మినీ గోకులాలు పథకంలో రెండు పశువుల షెడ్డుకి లక్ష, నాలుగు పశువుల షెడ్డుకు రూ.ఒకటిన్నర లక్షలు, ఆరు షెడ్లకు రూ.1.8లక్షలు నిర్ణయించారన్నారు. ఈ పథకం పాడి రైతులకు ఎంతో ఉపయోగకరమైందన్నారు. నేటి ప్రభుత్వం ఈ పథకాన్ని పున:ప్రారంభించి పూర్తి చేసిన రైతులకు వెంటనే బిల్లులు చెల్లించి అసంపూర్తిగా ఉన్న వాటిని పూర్తి చేయించి రాష్ట్రంలో పాడి రైతులందరికి అందించాలని డిమాండ్ చేశారు. కేవలం తాగునీరు రూ.20 ఉంటే కష్టపడి పెట్టుబడి పెట్టి ఉత్పత్తి చేసే లీటరు పాల ధర రూ.22 ఉండటం దారుణమన్నారు. ప్రభుత్వ పాడి పరిశ్రమ అభివృద్ధిపై దృష్టి సారించాలన్నారు. పాల సేకరణ ధర లీటరు రూ.80 పెంచాలన్నారు. వైయస్సార్ భరోసాలో భాగంగా పాల కేంద్రంలో పాలుపోసే ప్రతీ రైతుకు తెలంగాణా, మహారాష్ట్ర, కర్ణాటక మాదిరిగా బోనస్ ఇస్తానన్న హామీని అమలు చేయాలన్నారు. గ్రామీణ ఉపాధి హామీ పథకం నిధులతో ఇచ్చే పూర్తి శాతం సబ్సిడితో పశుగ్రాస క్షేత్రాలు పాడి రైతులందరికి అందించాలన్నారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం జిల్లా కార్యదర్శి మేకా సత్యనారాయణ, జిల్లా రైతు సంఘం సహాయ కార్యదర్శి జి.గురుబాబు, సామాజిక హక్కుల నర్సీపట్నం వేదిక కన్వీనర్ ఎం.రామునాయుడు తదితరులు పాల్గొన్నారు.

# చట్టాలను సద్వినియోగం చేసుకోవాలి

## ఐ .సి.డి.ఎస్ అర్బన్ -1 సూపర్ వైజర్ రాజేశ్వరి




కంచరపాలెం , మహిళలు మరియు బాలికలు వారి రక్షణకు ప్రభుత్వాలు పెద్ద పేట వెస్తూ చేసిన చట్టాలను సద్వినియోగం చేసుకోవాలని ఐ .సి.డి.ఎస్ అర్బన్ -1 సూపర్ వైజర్ రాజేశ్వరి పెర్కొన్నారు . ఈమేరకు పోషన్ అభియాన్ కార్యక్రమంలో బాగంగా జీవీఎంసీ 40 వ వార్డు పరిది జాకీర్ హుస్సేన్ నగర్ అంగన్వాడీ కేంద్రంలో మంగళవారం ఉదయం అంతర్జాతీయ మహిళ మరియు బాలికల దినోత్సవ వేడుకలు నిర్వహించారు .

కార్యక్రమంలో పాల్గున్న ఆమే ఈసందర్బం గా మాట్లడుతూ మహిళా రక్షణకు కేంద్ర రాష్ట్ర కఠిన మైన చట్టాలు తీసుకు వచ్చాయని గుర్తు చేసారు. అందులో బాగంగా తక్షణ సహాయానికి రూపొందించిన "దిశ " యాప్ ను తప్పగ వినియోగించాలని కోరారు .

కార్యక్రమంలో మహిళలకు కిశోర బాలికలకు వ్యక్తిగత శుభ్రత , పోషకాహార విలువలు తెలుపుతూ అవగహన కల్పించారు .

నిత్యం అంగన్వాడీ కేంద్రంలో గర్భిణీ , బాలింతలకు అందిస్తున్న పౌష్టిక ఆహారం అందిపుచ్చుకోవాలన్నారు .

కార్యక్రమంలో అంగన్వాడీ వర్కర్ లు హెల్పర్ లు పెద్ద సంఖ్యలో స్థానిక మహిళలు పాల్గున్నారు .

### ఫిర్యాదుల ఎప్పటికపుడు

# స్టేషన్‌కు అందజేయాలి

## ఎయిర్ పోర్ట్ ఎస్ .ఐ. మహేశ్వరావు ....



కంచరపాలెం : వార్డు సచివాలయం కార్యాలయాలకు వచ్చే పిర్యాదుల వివరాలు ఎప్పటికపుడు సమీప పొలీస్ స్టేషన్ లకు అందజేయాలని ఎయిర్ పోర్ట్ ఎస్ .ఐ మహేశ్వరావు పెర్కొన్నారు .

ఈమేరకు ఆర్ .అండ్ .బి కూడలి వద్ద నున్న ఎయిర్ పోర్ట్ జోన్ పొలీస్ స్టేషన్ లో వార్డు సచివాలయం మహిళా పొలీస్ లకు మంగళవారం ఉదయం ఆయన అవగహన సదస్సు నిర్వహించారు. వివిద సమస్యలతో వచ్చే మహిళా పిర్యాదు దారుల వివరాలు గోప్యంగా ఉంచుతూ తక్షణం పోలీసు లకు సమాచారమివ్వాలని తెలిపారు. నిత్యం ఎన్ని పిర్యాదులు వస్తున్నాయన్న సమాచారాన్ని మినిట్ బుక్ లో నమోదు చేసుకోవాలన్నారు. పిర్యాదు దారులతో స్నేహ బావంతో మెలగాలని సూచించారు. కార్యక్రమంలో ఎయిర్ పోర్ట్ జోన్ సిబ్బంది తో పాటుగా పెద్ద సంఖ్యలో వార్డు సచివాలయం మహిళా పోలీస్ లు పాల్గున్నారు.

# ముఖ్యమంత్రి సహాయనిధి అందజేసిన ఎమ్మెల్యే గణేష్



నర్సీపట్నం : నర్సీపట్నం ఎమ్మెల్యే పెట్ల ఉమాశంకర్‌గణేష్ మంగళవారం తన క్యాంపు కార్యాలయంలో వ్యాధిగ్రస్తులకు ముఖ్యమంత్రి సహాయనిధి అందజేశారు. నర్సీపట్నం మున్సిపాలిటీ 8వ వార్డు రామారావుపేటకు చెందిన రిటైర్డు ఆర్టీసి డ్రైవర్ మారిశెట్టి అప్పారావు మోకాళ్ల శస్త్ర చికిత్సకు అవసరం అయిన రూ.70వేలను అందజేశారు. అలాగే 12 ఏళ్ల గొల్లపల్లి శివకుమార్‌కు డెంగ్యూ వ్యాధికి సంబంధించి వైద్యం నిమిత్తం రూ.30వేలను అందజేశారు.ఈ కార్యక్రమంలో వైసిపి మున్సిపాలిటీ అధ్యక్షులు కోనేటి రామకృష్ణ, వైసిపి యూత్ నాయకులు సిరసపల్లి నాని తదితరులు పాల్గొన్నారు.

# బలవంతపు భూసేకరణ నిలుపుదల చేయాలి

## ల్యాండ్ పూలింగ్ జీవో నెం 72 రద్దు చేయాలి - సిపిఎం జిల్లా కార్యదర్శి కె.లోకనాథం



సబ్బవరం: పేదలకు ఇళ్ల స్థలాల పేరుతో ప్రభుత్వం విడుదల చేసిన జీవో నెం 72 తక్షణమే రద్దు చేయాలని రైతుల నుంచి భూములు లాక్కోవటం దుర్మార్గమని సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి కే లోకనాథం డిమాండ్ చేశారు మండల కేంద్రంలోని స్థానిక తాసిల్దార్ కార్యాలయం వద్ద సిపిఎం నాయకులు రైతులు ఆధ్వర్యంలో మంగళవారం ధర్నా నిర్వహించి తాసిల్దార్ కె రమాదేవి కి వినతిపత్రం అందజేశారు సిపిఎం జిల్లా కార్యదర్శి కే లోకనాథం , ఏపీ రైతు సంఘం జిల్లా అధ్యక్షులు గండి నాగబాబు , ఏపీ వ్యవసాయ కార్మిక సంఘం ప్రధాన కార్యదర్శి డి వెంకన్న , జిల్లా వ్యవసాయ కార్మిక సంఘం ఉపాధ్యక్షురాలు యు సత్యవతి ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత 30 ఏళ్లుగా దళితులు, రైతు కూలీలకు అప్పటి ప్రభుత్వాలు ఇచ్చినా బంజరు భూములను ల్యాండ్ పూలింగ్ పేరుతో అన్యాయంగా అక్రమంగా సాగు భూములను అధికారులు లాక్కోవడం అన్యాయమని డిమాండ్ చేశారు. తాతలు తండ్రులు నాటినుండి తర తరాలుగా సాగు చేసుకుంటూ జీవనం ఆధారంగా బతుకుతున్నారని బంజరు భూముల తో కుటుంబంతో సహా కష్టపడి సాగు చేసుకుంటున్నారని, జీడి, మామిడి, సపోటా వంటి కాయకూరలతో వాటిపై వచ్చే ఆదాయంతో జీవనం సాగిస్తున్నారని అలాంటిది పేద రైతులు సాగు చేసుకుంటాను భూములను ప్రభుత్వం బలవంత సేకరణ పేరుతో లాక్కోవడం అన్యాయమన్నారు. విశాఖ జిల్లాలో పది మండలాల్లో చేపట్టబోయే ల్యాండ్ పూలింగ్ జీవో 72 నిలుపుదల చేయాలని డిమాండ్ చేశారు పేదల భూములను నవరత్నాల పేరా సేకరించాలని వి ఎం ఆర్ డి ఎ నోటిఫికేషన్ విడుదల చేయగా అందులో అసైన్మెంట్ భూములు 25 52.5 3 పి ఓ టి చట్టం 1977 భూములు 464.60 ఎకరాలు ఆక్రమిత భూములు 2343.98 ఖాళీ స్థలాలు 755.59 ఎకరాలు మొత్తం 6116.50 ఎకరాలు సేకరిస్తున్నట్లు నోటిఫికేషన్ ప్రభుత్వం జారీ చేసింది లో అసైన్మెంట్ పట్టగలిగిన వారికి 900 చదరపు గజాలు 10 సంవత్సరాల పైగా ప్రభుత్వ భూములను ఆక్రమించుకున్న వారికి 450 గజాలు ఐదు నుంచి పదేళ్ల మధ్య ప్రభుత్వ భూములు ఉన్నవారికి 250 చదరపు గజాల చొప్పున ల్యాండ్ పూలింగ్ కింద ఇవ్వనున్నట్లు నోటిఫికేషన్ లో పేర్కొన్నారు ఇల్ల పట్టాల కోసం ల్యాండ్ పూలింగ్ పేరుతో పేదల భూములు తీసుకోవడం అన్యాయమన్నారు ల్యాండ్ పూలింగ్ సరైన విధానం కాదని పేదలు సాగులో ఉన్న భూములకు పట్టాలు ఇచ్చి హక్కు పత్రాలు ఇవ్వాలని కోరారు అనంతరం ఒక్కొక్క రైతు తాసిల్దార్ కి దరఖాస్తులు ఇచ్చారు వారికి తక్షణమే రసీదులు ఇవ్వాలని డిమాండ్ చేశారు భవిష్యత్తులో మరింత ఉద్యమాలు చేపడతామని సిపిఎం నేతలు హెచ్చరించారు ఈ కార్యక్రమంలో కే .కోటేశ్వరరావు, ఎం గౌరిష్ చిన్నంనాయుడు, వరహాలమ్మ, అప్పలనాయుడు, అత్యధిక సంఖ్యలో మహిళలు, రైతులు తదితరులు పాల్గొన్నారు.



మొదటి పేజీ తరువాయి

# ప్రజా తీర్పు

పోషిస్తుందన్నారు. ఇక ఢిల్లీ అభివ ృద్ధికి క ృషి చేస్తుందనే నమ్మకంతో కేజ్రీవాల్ అండ్ టీమ్‌కు అభినందనలు అంటూ నడ్డా ట్వీట్ చేశారు.

అసెంబ్లీ రద్దుకు సిఫార్సు

ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల ఫలితాల్లో ఆమ్ ఆద్మీ పార్టీకి బంపర్ మెజార్టీ రావడం, నేటితో అసెంబ్లీ కాలపరిమితి ముగియడంతో ఢిల్లీ శాసనసభను లెఫ్టినెంట్ గవర్నర్ అనిల్ బైజాల్ రద్దు చేశారు. త్వరలోనే కేజ్రీవాల్ నాయకత్వంలోని కొత్త ప్రభుత్వం కొలువుదీరనుంది.

డిప్యూటీ సీఎం విజయం

ఢిల్లీ డిప్యూటీ సీఎం మనీశ్ సిసోడియా పట్‌పర్ గంజ్ నియోజకవర్గంలో బీజేపీ అభ్యర్థి రవి నేగిపై దాదాపు 3,571 ఓట్ల మెజారిటీతో గెలుపొందారు. ఇక దేశ రాజధాని ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల ఫలితాల్లో ఆమ్‌ఆద్మీ పార్టీ దూసుకెళ్తుంది. బీజేపీ, కాంగ్రెస్ పార్టీలను మరోసారి ఖంగుతినిపిస్తూ అరవింద్ కేజ్రీవాల్ నాయకత్వంలోని ఆప్ పార్టీ విజయ దుందుభి మోగిస్తోంది.

కేజ్రీవాల్‌కు ప్రశాంత్ కిశోర్ అభినందనలు

ఢిల్లీ ఫలితాలపై ప్రముఖ ఎన్నికల వ్యూహకర్త ప్రశాంత్ కిశోర్ ట్వీటర్ వేదికగా స్పందించారు. ఆమ్ ఆద్మీ పార్టీని గెలిపించినందుకు ఢిల్లీ ప్రజలకు ధన్యవాదాలు తెలిపారు. మూడోసారి సీఎం కాబోతున్న కేజ్రీవాల్‌కు అభినందనలు తెలిపారు.' భారత దేశ ఆత్మను కాపాడినందుకు ఢిల్లీ ప్రజలకు ధన్యవాదాలు' అని ప్రశాంత్ కిశోర్ ట్వీట్ చేశారు. కాగా,ఢిల్లీ ఎన్నికల్లో కేజ్రీవాల్‌కు ప్రశాంత్ కిశోర్ ఎన్నికల వ్యూహకర్తగా పనిచేసిన విషయం తెలిసిందే.

టాపాసులు కాల్చకండి : కేజ్రీవాల్

ఆప్ భారీ విజయం దిశగా దూసుకెళ్తుండడంతో ఆ పార్టీ కార్యకర్తలు సంబరాలకు సిద్ధమయ్యారు. ఈ నేపథ్యంలో ముఖ్యమంత్రి కేజ్రీవాల్ కీలక ప్రకటన చేశారు. పార్టీ విజయోత్సవాల్లో భాగంగా టపాసులు కాల్చవద్దని కార్యకర్తలకు ఆదేశించారు. పటాకుల స్థానంలో స్వీట్లు పంపిణీ చేయండి అని ఢిల్లీ సీఎం చెప్పారు. ఢిల్లీ వాయు కాలుష్యం ద ృష్ట్యా సీఎం కేజ్రీవాల్ ఈ మేరకు నిర్ణయం తీసుకు న్నారని ఆప్ పేర్కొంది. సీఎం కేజ్రీవాల్ ఆదేశాల మేరకు ఆప్ శ్రేణులు టపాసులు పేల్చడం లేదు. టపాసులకు బదులు బెలూన్లను గాల్లోకి వదిలి, స్వీట్లు పంచుకుంటూ ఆనందం వ్యక్తం చేశారు.

ఉచిత విద్యుత్‌తో ఆప్‌కు అనుకూలం: బీజేపీ ఎంపీ

నెలకు 200 యూనిట్లలోపు విద్యుత్ వినియోగించే వారికి బిల్లు ఉండదని కేజ్రీవాల్ సర్కార్ తీసుకున్న నిర్ణయం అసెంబ్లీ ఎన్నికల్లో పేదల ఓటింగ్‌పై ప్రభావం చూపిందని ఢిల్లీ బీజేపీ ఎంపీ రమేష్ బిధురి అన్నారు. ఢిల్లీ ఎన్నికల్లో ఆప్ దూకుడు చూస్తుంటే కేంద్ర ప్రభుత్వ పథకాలను తమ పార్టీ శ్రేణులు ప్రజలకు చేరువ చేయడంలో విఫలమైనట్టు కనిపిస్తోందని వ్యాఖ్యానించారు.

ఓటమికి బాధ్యత వహిస్తా : మనోజ్ తివారీ

ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల్లో ఓటమికి బాధ్యత వహిస్తానని బీజేపీ ఢిల్లీ చీఫ్ మనోజ్ తివారీ అన్నారు. ఆప్ దూకుడుతో కాషాయ పార్టీ కొద్దిస్థానాలకే పరిమితం కావడంతో పార్టీ శ్రేణులు నిరుత్సాహానికి గురయ్యాయి. 70 స్థానాలు కలిగిన ఢిల్లీలో ఆప్ ప్రస్తుతం 50 స్థానాల్లో ముందజంలో ఉండగా, బీజేపీ 20 స్థానాల్లో ఆధిక్యం కనబరుస్తోంది. 2015 ఎన్నికల్లో బీజేపీ కేవలం మూడు స్థానాలు గెలుచుకున్న బీజేపీ పుంజుకోవడం ఒక్కటే ఆ పార్టీకి ఊరట ఇస్తోంది.

## సూపర్బ్ విక్టరీ: ఏపీ సీఎం జగన్ మోహన్ రెడ్డి

ఎగ్జిట్ పోల్స్ ఫలితాలను తలదన్ని అఖండ విజయంతో ఆప్ దూసుకపోతోంది. ఇప్పటికే 45 స్థానాల్లో ఆప్ గెలుపొందగా.. 18 స్థానాల్లో ఆధిక్యంలో ఉంది. ఇక కేజ్రీవాల్ అండ్ టీం సాధించిన ఈ సూపర్బ్ విక్టరీపై ఏపీ సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ట్విటర్ వేదికగా స్పందించారు.

## మ్యుటేషన్ సేవలో ముందడుగు

రికార్డింగ్ అధికారులుగా గుర్తించారు. వీరి నియామక అధికారం సంబంధిత జిల్లా కలెక్టర్లకు అప్పగించారు. రిజిస్ట్రేషన్ జరిగిన వెంటనే రెవెన్యూ రికార్డుల ఆన్‌లైన్ భూమి బదలాయింపు కోసం ఎటువంటి రుసుము చెల్లించనవసరం లేకుండా భూ రికార్డుల మార్పిడి నమూనా (ఆర్ఓఆర్ -1బీ, అడంగల్) వివరాలు ఆన్‌లైన్ ద్వారా రెవెన్యూ శాఖకు పంపబడతాయి. అలాగే ఈ భూ మార్పిడి వివరాలను మీ భూమి పబ్లిక్ పోర్టల్ (www.meebhoomi.ap.gov.in) లో సరిచూసుకునే సదుపాయం కూడా ప్రభుత్వం కల్పించింది. కాగా, క ృష్ణా జిల్లా కంకిపాడు మండలంలో ఆటో మ్యుటేషన్ సేవలను పైలట్ ప్రాజెక్టుగా చేపట్టిన ప్రభుత్వం.. దానిని విజయవంతంగా అమలు చేసింది. ఈ క్రమంలో ఆటో మ్యుటేషన్ విధానాన్ని రాష్ట్రమంతటా అమలు చేసే దిశగా ప్రభుత్వం చర్యలు తీసుకుంది.

## కమిటీ నియామకం సాధ్యం కాదు

సాధ్యం కాదని కార్యదర్శి వారికి వివరించినట్లు తెలిసింది.

ఉమ్మారెడ్డి అభ్యంతరం

సెలెక్ట్ కమిటీ నియామకానికి తన నిర్ణయానుసారం నోటిఫికేషన్ జారీ చేయాల్సిందిగా చైర్మన్ షరీఫ్ లెజిస్లేచర్ కార్యదర్శికి ఆదేశాలివ్వడాన్ని శాసనమండలిలో ప్రభుత్వ చీఫ్ విప్ ఉమ్మారెడ్డి వెంకటేశ్వర్లు ప్రశ్నించారు. పాలనా వికేంద్రీకరణ బిల్లును జనవరి 21న అసెంబ్లీ ఆమోదించి అదే రోజు శాసనమండలికి పంపింది. 22న మంత్రులు బుగ్గన రాజేంద్రనాథ్, బొత్స సత్యనారాయణలు ఈ బిల్లును మండలిలో ప్రతిపాదించారు. నిబంధనల ప్రకారం బిల్లును సెలెక్ట్ కమిటీకి పంపాలంటే ప్రతిపక్షం ఆ బిల్లును మండలి పరిశీలనకు తీసుకోవడానికి ముందే నోటీసులు ఇవ్వాలి. అయితే అలా జరగకపోగా, రెండు రోజుల సుదీర్ఘ వివాదానంతరం 23వ తేదీ చైర్మన్.. తన విచక్షణాధికారాలను ఉపయోగిస్తూ బిల్లును సెలెక్ట్ కమిటీకి పంపిస్తున్నట్లు చెప్పి సమావేశాలను వాయిదా వేయడంతో వివాదం తలెత్తడం తెలిసిందే.

## 'దిశ' అమలుకు పాలనా అనుమతులు

ప్రత్యేక కోర్టులను ఏర్పాటు చేయనున్నట్టు రాష్ట్ర హోంశాఖ తెలిపింది. మరోవైపు ప్రభుత్వ విభాగాల్లో మహిళలపై లైంగిక వేధింపులను అరికట్టేందుకు ప్రత్యేక కమిటీలను ఏర్పాటు చేయాలని హోంశాఖ ఆదేశాలు జారీ చేసింది. హోంశాఖ ఆదేశాల నేపథ్యంలో పనిచేసే చోట లైంగిక వేధింపుల నిరోధానికి, పర్యవేక్షణకు కమిటీని ఏర్పాటు చేస్తున్నట్లు పంచాయితీరాజ్ శాఖ ముఖ్య కార్యదర్శి గోపాలక ృష్ణ ద్వివేది తెలిపారు ఈమేరకు ఉత్తర్వులు జారీ చేశారు.

## 15వ తేదీ నుండి పింఛను కార్డులు పంపిణీ

మాట్లాడుతూ పేదలందరికీ ఇల్లు కార్యక్రమంలో ఉగాది నాటికి ఇళ్ల స్థలాల పట్టాలు అందజేసేందుకు సిద్ధం చేస్తున్నామని ముఖ్యమంత్రికి తెలిపారు. ల్యాండ్ పూలింగ్ ద్వారా తీసుకున్న భూములకు, సేకరించిన ప్రభుత్వ భూములకు లేఔట్లను సిద్ధం చేస్తున్నట్లు తెలిపారు. వి ఎం ఆర్ డి ఎ వారు టెండర్లను కూడా పిలిచారని తెలియజేశారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ విశాఖపట్నం నుండి జాయింట్ కలెక్టర్లు ఎస్. శివ శంకర్ ఎం. వేణుగోపాల్ రెడ్డి, జీవీఎంసీ కమిషనర్ జి స ృజన డి ఆర్ వో శ్రీదేవి డి పి ఓ గోవిందరావు, పి డి డి ఆర్ డి ఎ విశ్వేశ్వరరావు వ్యవసాయశాఖ జెడి లీలావతి సిపిఓ రామారావు సాంఘిక సంక్షేమ జెడి రమణ మూర్తి గ ృహ నిర్మాణ శాఖ పిడి జయ రామ చారి జిల్లా పరిషత్ సీఈఓ నాగార్జునసాగర్ డ్వామా పిడి సందీప్ డి ఈ ఓ లింగేశ్వర రెడ్డి డిఎంఅండ్ హెచ్ ఓ తిరుపతి రావు తదితరులు పాల్గొన్నారు.

# అర్హులైన అందరికీ సంక్షేమ ఫలాలు అందజేయాలి

## 32వార్డులో 141, 142, 143 సచివాలయాలను సందర్శించిన కె.కె.రాజు



అక్కయ్యపాలెం : విశాఖ ఉత్తర నియోజకవర్గం 32వ వార్డు సచివాలయం నంబర్స్ 141, 142, 143లను విశాఖ ఉత్తర నియోజకవర్గ సమన్వయ కర్త కె.కె.రాజు సందర్శించి అర్హులైన ప్రతీ ఒక్కరికి ప్రభుత్వ సంక్షేమ పథకాలు చేరవేయా లని సచివాలయ మరియు వాలంటరీ సిబ్బందికి సూచించారు. ఈ కార్యక్రమంలో జోన్-4 డీఈ వెంకట్రావు, ఏఈ నరసింహమూర్తి, ప్రభుత్వ అధికారులు, 32వ వార్డు మాజీ కార్పొరేటర్ బానాల శ్రీను, బాబురావు, గోపి, పి.అప్పారావు, వెంకట్, రాజు, నీలబాబు, ఇందు, గోపి, రామన బాబు, జగదీష్ తదితరులు పాల్గొన్నారు.

## కెజిహెచ్‌లో కరోనా వైరస్ పేషెంట్లకు ప్రత్యేక వార్డులు

**ముందు జాగ్రత్త చర్యలు భేష్ .. ఎపిడమియాలజిస్ట్ డా.షిఖా వర్ధన్**



విశాఖపట్నంః కె.జి.హెచ్.లో కరోనా వైరస్ పేషెంట్లకు ప్రత్యేక వార్డులు ఏర్పాటు చేసినట్లు కేంద్ర వైద్య ఆరోగ్య కుటుంబ సంక్షేమం బ ృందం సభ్యులు ఎన్.సి.డి.సి., న్యూఢిల్లీ ఎపిడిమియాలజిస్ట్ డా. షిఖా వర్ధన్ పేర్కొన్నారు. కరోనా వైరస్ సోకితే తీసుకోవలసిన ముందు జాగ్రత్తలపై కేంద్ర వైద్య ఆరోగ్య కుటుంబ సంక్షేమం బృందం సభ్యులు డా.షిఖా వర్ధన్ తో పాటు సఫార్జంగ్ హాస్పిటల్, ఢిల్లీ, ఫిజీషియన్ డా. కపూర్ సిహెచ్ చౌదరి, మైక్రోబయాలజిస్ట్ డా. ఆర్.ఎం.ఎల్. హాస్పిటల్, ఢిల్లీ నుండి డా. అనూరాధ షలానియలు కె.జి.హెచ్.ను మంగళవారం సందర్శించారు. కరోనా వైరస్ నిర్ధారణకు ముందు ఒక వార్డులో ఉంచాలని, కరోనా వైరస్ ఉందని నిర్ధారణ జరిగితే ఐసోలేట్ రూంలోనికి మార్చాలని వైద్యులు శిఖా వర్ధన్ కెజిహెచ్ పర్యవేక్షకులకు తెలిపారు. ఐసోలేట్ రూంలో ఎయిర్ కండీషనర్ ఏర్పాటు చేయాలని సూచించారు. రూంలో లోపల ఉండే గాలిని బయటకు పంపే ఫ్యాన్స్ ఏర్పాటు చేయాలని సూచించారు. అంతర్జాతీయ ప్రయాణీకులకు విమానాశ్రయంలోనే వైద్య పరీక్షలు నిర్వహించాలని తెలిపారు. కరోనా వైరస్ లక్షణాలు ఉన్నట్లైతే సస్పెక్ట్ లో పెట్టాలన్నారు. ఎవరికైనా కరోనా వైరస్ ఉందని నిర్ధారణ జరిగితే అలాంటి వారిని ప్రత్యేక వార్డులోనికి మార్చాలన్నారు. కెజిహెచ్ పర్యవేక్షకులు డా. జి అర్జున్ మాట్లాడుతూ కరోనా వైరస్‌కు సంబంధించి 18 పోస్టర్లను ఏర్పాటు చేసినట్లు వివరించారు. రాపిడ్ ఏక్షన్ ఫోర్స్ బ ృందాన్ని ఏర్పాటు చేసినట్లు పేర్కొన్నారు. కరోనా వైరస్ వార్డులో ప్రస్తుతం 20 పడకలు ఏర్పాటు చేయడమైనదని, అవసరమైతే మరిన్ని పడకలు ఏర్పాటు చేయనున్నట్లు ఆయన వివరించారు. కరోనా వైరస్ సోకిన పేషెంట్లు వస్తే వారికి వైద్యం చేసే సిబ్బంది డ్రస్ ఏ విధంగా వినియోగించాలనే దానిపై శిక్షణ ఇవ్వనున్నట్లు ఆయన పేర్కొన్నారు. వైరాలజీ లేబరేటరీ ఇక్కడే ఉందని, పరీక్షలు కె.జి.హెచ్.లోనే చేయనున్నట్లు తెలిపారు.

కరోనా వైరస్‌పై ఏ విధమైన అపోహాలు చెందవద్దని ఆయన చెప్పారు. ఈ కార్యక్రమంలో డి.ఎం.ఇ. అరుణ కుమారి, అదనపు సంచాలకులు సావిత్రి, కెజిహెచ్ ఆర్ఎంఓలు సాధన, తదితరులు పాల్గొన్నారు.

## రాజధానికి విశాఖ అనుకూలం

- ఇప్పటికే విశాఖ కేంద్రంగా రాజధాని ప్రక్రియ ప్రారంభం
- ఉత్తరాంధ్ర ద్రోహి చంద్రబాబు
- వైసిపీ నాయకులు జంగా కృష్ణమూర్తి




విశాఖ సిటీ : విశాఖ నగరం రాజధానికి అనుకూలమని, రాజధాని ఏర్పాటు తో ఉత్తరాంధ్ర ప్రాంతం మరింత అభివ ృద్ధి చెందుతుందని వైసిపీ బీసీ సంఘం రాష్ట్ర అద్యక్షుడు జంగా కృష్ణమూర్తి తెలిపారు. మంగళవారం ఆశీల్‌మెట్ట ప్రాంతంలో వేమన మందిరంలో ఉత్తరాంధ్ర బీసీ కుల సంఘాల ఆధ్వర్యంలో వైసిపీ విశాఖ పార్లమెంట్ బీసీ సెల్ అద్యక్షుడు కంటిరెడ్డి రామన్న పాత్రుడు అద్యక్షతన రౌండ్ టేబుల్ సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా అన్ని ప్రాంతాల అభివ ృద్ధి ఆలోచనతో ముఖ్యమంత్రి జగన్మోహనరెడ్డి మూడు రాజధానుల నిర్ణయం తీసుకోవడం అభినందనీయం అన్నారు.

విశాఖ కేంద్రంగా పరిపాలన రాజధానికై ఇప్పటికే అసెంబ్లీలో తీర్మానం జరిగిందన్నారు. విశాఖ రాజధాని రాకుండా ఆపడానికి ప్రయత్నిస్తూ చంద్రబాబు ఉత్తరాంధ్ర ద్రోహిగా మిగిలి పోయారన్నారు.

వైసిపీ నగర అధ్యక్షుడు వంశీక ృష్ణ శ్రీనివాస్ మాట్లాడుతూ విశాఖకు రాజధాని రాకతో ఉపాధి అవకాశాలు పెరుగుతాయన్నారు. పరిశ్రమలు, ఐటీ హబ్‌లు వచ్చి ఉత్తరాంధ్ర అభివ ృద్ధి చెందుతుంది. చంద్రబాబు మనసులో మార్పు రావాలి. రియల్ ఎస్టేట్ వ్యాపారం కోసం మాత్రమే అమరావతి కావాలి అంటున్నారు. అడవిలో రాజధాని పెట్టి ప్రజాధనం వ ృధా చేస్తున్నారు. విశాఖ పర్యాటక, రవాణా మార్గాలు అనుకూలంగా వున్నాయి. ముఖ్యమంత్రి జగన్మోహనరెడ్డి నిర్ణయానికి అందరూ కట్టుబడి వుండాలి.

విఎం ఆర్ డి ఏ చైర్మన్ ద్రోణంరాజు శ్రీనివాస్ రావు మాట్లాడుతూ రానున్న రెండు నెలల్లో ముఖ్యమంత్రి జగన్మోహనరెడ్డి విశాఖపట్నం కేంద్రంగా నివాసం ఏర్పాటు చేసుకుని విశాఖపట్నం నుంచే రాష్ట్ర పాలన సాగుతుంది అన్నారు. చంద్రబాబు నాయుడు తన ఉనికిని కోల్పోతారనే అభద్రతా భావంలో వున్నారు. ముఖ్యమంత్రి జగన్మోహనరెడ్డి ప్రజా సంకల్పయాత్ర చేసి ప్రజల హృదయాలను గెలుచుకున్నారు. గతంలో హైదరాబాద్‌కి ఈ ప్రాంతం నుంచి వెళ్ళే విషయాన్ని గుర్తు చేశారు. విశాఖ కాస్మో పాలిటిన్ సిటీ గా వుంది. ఇక్కడ రాజధాని పెడితే విశాఖ ప్రాంతం మరింత అభివ ృద్ధి చెందుతుంది. అమరావతి రైతులకు అన్యాయం జరగదు. అసెంబ్లీ, ఎమ్మెల్యే మంత్రులు క్వార్టర్‌లు అమరావతిలోనే వుంటాయి. మెట్రో రైలు 146 కి.మీ కి డీపీఆర్ తయారవుతోంది. మూడు జిల్లాల అభివృద్ధికి కావలసిన నిర్దిష్ట ఏర్పాట్లు వైసిపీ ప్రభుత్వం చేస్తుందన్నారు. అమరావతి రైతులపై చంద్రబాబుకి చిత్తశుద్ధి లేదు.

ఈ రౌండ్ టేబుల్ సమావేశంలో గాజువాక ఎమ్మెల్యే తిప్పల నాగిరెడ్డి, కోలా గురువులు, రొంగలి జగన్నాధం, ఫక్కి దివాకర్, సాగరిక, వాసు, పీలా వెంకట లక్ష్మీ, గండి జ్యోతి, యువశ్రీ, వాసుగౌడ్, కిషోర్ అధిక సంఖ్యలో బీసీ కులాల నేతలు పాల్గొన్నారు.

## అప్పన్నను దర్శించుకున్న పేపర్ ల్యాయిడ్ ఆన్‌దిటేబుల్ కమిటీ సభ్యులు



సింహాచలం : శ్రీ వరాహ లక్ష్మీ నరసింహ స్వామి వారిని పేపర్ ల్యాయిడ్ ఆన్‌ది టేబుల్ పై ఏర్పాటైన రాష్ట్ర శాసనమండలి కమిటీ సభ్యులు ఎలమంచిలి వెంకట బాబు రాజేంద్రప్రసాద్ చైర్మన్, ఇలా వెంకటేశ్వర రావు , చిక్కాల రామచంద్రరావు, రామ సూర్య రావుల

సీనియర్ అసిస్టెంట్ కె రాజశేఖర్ , టి ఆర్ వి రవి జూనియర్ అసిస్టెంట్ బి గౌరీ శంకర్, డి సూరిబాబు తదితరులు మంగళవారం నాడు దర్శించుకున్నారు. సింహగిరి కి చేరుకున్న వీరికి అలయ ఈఓ ఎం వేంకటేశ్వర రావు మేళతాళాలు మంగళ వాయిద్యాల నడుమ ఘనస్వాగతం పలకగా . అర్చక స్వాములు పూర్ణకుంభంతో ఆహ్వానం పలికారు. తొలుత కప్పస్థంభం ఆలింగనం చేసుకోగా స్వామివారికి తమగోత్రనామాలతో ప్రత్యేక పూజలు చేయించారు. దర్శనాంతరం వేద పండితులు ఆశీర్వచనం పలికారు. అలయ కార్యనిర్వాహ ణాధికారి స్వామివారి శేషవస్త్రంతో సత్కరించి తీర్థప్రసాదలు అందజేశారు.

## కరెంటు చార్జీల హైక్ - ప్రజలకు షాక్"



మాధవధార : కరెంటు చార్జీలు పెంచాలి అన్న ప్రతిపాదన వలన, 500 యూనిట్లు కంటే ఎక్కువ వినియోగిస్తే యూనిట్ ధర సుమారు 10 రూపాయలు కి పెంచాలి అన్న ప్రతిపాదన వలన అన్నీ వర్గాల ప్రజలు కు బారం పడుతుందని

ఎండ మాధవ స్వామి అభిప్రాయపడ్డారు. ఎక్కువ మంది మధ్య తరగతి వర్గాల ప్రజలు అధిక మొత్తం లో బిల్లు చెలెంచల్సి వస్తుంది, అన్ని రకాల పరిశ్రమలలో నెలకు 500 యూనిట్స్ కు మించి కరెంటు వినియోగం ఉంటుంది కనుక, పరిశ్రమల మీద కూడా భారం పడుతుంది, తధ్ ద్వారా అన్ని రకాల ఉత్థతుల మీద ధరలు పెరిగే అవకాసం ఉంటుంది, వస్తువుల ధరలు పెరగడం వలన పేద, మధ్య తరగతి వర్గాల ప్రజలు కు ఎక్కువ భారం, కనుక ప్రభుతవపరంగా విద్యుత్ రంగ సంస్థల విద్యుత్ చార్జీల పెంపు ప్రతపాదనలపై చర్చించి యూనిట్ స్లాబ్స్ లను, ధరలను నిర్ణయించే ముందు అన్ని వర్గాల ప్రజలకు భారం లేకుండా చూడాలని పేర్కొన్నారు.

## ఇఇఇ విభాగాధిపతిగా ఆచార్య ప్రేమ్ కుమార్

**అభినందించిన వీసీ ఆచార్య పి.వి.జి.డి ప్రసాద రెడ్డి**

ఆంధ్రవిశ్వవిద్యాలయం : మహిళా ఇంజనీరింగ్ కళాశాల ఎలక్ట్రికల్ ఇంజనీరింగ్ విభాగాధిపతిగా ఆచార్య ఎన్.ప్రేమ్ కుమార్ నియమితులయ్యారు. మంగళవారం ఉదయం ఏయూ వీసీ ఆచార్య పి.వి.జి.డి ప్రసాద రెడ్డి సమక్షంలో రిజిస్ట్రార్ ఆచార్య వి.క్రిష్ణమోహన్ నుంచి నియామక ఉత్తర్వులను స్వీకరించారు. ఆచార్య ప్రేమ్ కుమార్ మూడు సంవత్సరాల కాలం ఈ పదవిలో కొనసాగుతారు. మహిళా ఇంజనీరింగ్ కళాశాలలో విభాగ అభివృద్ధికి, పూర్తిస్థాయిలో ఉపాధి కల్పన దిశగా పనిచేయాలని వీసీ సూచించారు.

## అంతర్ కళాశాలల

# క్రీడా పోటీల విజేత గీతం విశాఖ జట్టు



సాగర్‌నగర్ : గీతం డీమ్డ్ విశ్వవిద్యాల యంలో జరుగుతున్న అంతర్ కళాశాలల పురషుల మరియు మహిళల క్రీడా పోటీలు మంగళవారం ముగిశాయి. పోటీలన్నింటిలో అత్యుత్తమ ప్రతిభకనబరిచి గీతం విశాఖ జట్లు ఛాంపియన్ షిప్‌ను సాధించాయి. బహుమతి ప్రధానోత్సవ సభకు గీతం వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ కె.శివరామకృష్ణ ముఖ్యఅతిధిగా హజరై విజేతలను అభినందించి సర్టిఫికేట్‌లను, ట్రోఫీలను అందజేశారు. కార్యక్రమంలో రిజిస్ట్రార్ ప్రొఫెసర్ కె.వి.జి.డి.బాలాజీ, గీతం స్పోర్ట్సు బోర్డు కార్యదర్శి డాక్టర్ కె.రామకృష్ణారావు, సహయ డైరక్టర్‌లు శ్రీనివాసు, డి.వంశీకృష్ణా తదితరులు పాల్గొన్నారు. పోటీలకు విశాఖపట్నం, హైదరాబాద్, బెంగుళూర్ లనుంచి క్రీడాకారులు హజరయ్యారు.

వాలీబాల్ లీగ్ పోటీలో గీతం విశాఖ జట్టు హైదరాబాద్, బెంగుళూర్ జట్లపై వరస విజయాలు సాధించింది. క్రికెట్ లీగ్‌లో సహితం అదే హవాను కొనసాగిస్తూ హైదరాబాద్ జట్టు పై 4 వికేట్ల తేడాతో, బెంగుళూరు జట్టుపై 37 పరుగుల తేడాతో విజయాలు నమోదు చేసింది. మహిళల బ్యాడ్మింటెన్ పోటీలలో హైదరాబాద్ జట్టుపై 2-1 స్కోరుతో గీతం విశాఖ జట్టు విజయం సాధించింది. పురషుల బ్యాడ్మింటన్ పోటీలలో, టేబుల్ టెన్నిస్, చదరంగం పోటీలలో సాధించిన విజయాలతో పాటు మహిళా విభాగంలో సహితం గీతం విశాఖ జట్లు ఘనవిజయాలు సాధించి చాంఫియన్ షిప్‌ను కైవశం చేసుకున్నాయి.

## కరాటేలో కేథరిన్ విద్యార్థులకు మెడల్స్



భీమునిపట్నం: ఈనెల 7 నుంచి 9 వరకు విశాఖపట్నం స్వర్ణభారతి ఇండోర్ స్టేడి యంలో జరిగిన నిజి సాట్ కన్ నేషనల్ ఓపెన్ చాంపి యన్ షిప్ 2020 ఆధ్వర్యంలో జరిగిన కటా చాంపియన్ షిప్ లో స్కూల్ విద్యార్థులకు మెడల్స్ సాధించారనీ కేథరిన్ విద్యా సంస్థల అధినేత అలీవర్ రాయ్ తెలిపారు.ఈ సంద ర్భంగా ఆయన మాట్లాడుతూ కాటా విభాగంలో 9వతరగతి విద్యార్థినులు ఎం.హేమలత, ఎస్.కె రేష్మి రుక్సేనా, 8వ తరగతి విద్యార్థి జె.లతిక్ లు సిల్వర్ మెడల్స్ గెలుచు కున్నారని. అదేవిధంగా 7వ తరగతి విద్యార్థినులు ఎస్. దివ్య,జె.హారిణి బ్రాంజ్ మెడల్స్ గెలుచుకున్నారని తెలిపారు. కుమిటీ (ఫైట్) లో 9వతరగతి విద్యార్థి ఎ.అభిలాష్ గోల్డ్ మెడల్, 8వతరగతి విద్యార్థి కె. భాను ప్రకాష్ సిల్వర్ మెడల్, 9వతరగతి విద్యార్థిని, ఎం.తేజస్విని, 7వతరగతి విద్యార్థి యు.మోహన్ రెడ్డి బ్రాంజ్ మెడల్స్ గెలుచుకున్నారని ఆయన తెలిపారు. అదేవిధంగా 7వతరగతి విద్యార్థిసి.హెచ్ సాయి వరుణ్ 5వ స్థానంలో నిలిచినట్లు తెలిపారు. విద్యార్థిని విద్యార్థులను, కరాటే ట్రైనర్ బి. అప్పారావులను అలీవర్ రాయ్ అభినందించారు.

## ఘనంగా పండిట్ దీనదయాళ్ వర్థంతి




విశాఖ సిటీః మంగళవారం ఉదయం లాసన్స్ బే కాలనీ లోని భారతీయ జనతా పార్టీ విశాఖ నగర కార్యాలయంలో భారతీయ జనతా పార్టీ ఏకాత్మతా మానవతా వాదం సిద్ధాంతకర్త, భారతీయ జనసంఘ్ పూర్వ అధ్యక్షుడు పండిట్ దీనదయాళ్ ఉపాధ్యాయ వర్థంతిని సమర్పణ దివస్‌గా జరుపుకొని నివాళులర్పించారు. విశాఖపట్నం జిల్లా అధ్యక్షుడు మేడపాటి రవీంద్ర అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో ముఖ్య అతిధిగా పాల్గొన్న బీజేపీ జాతీయ ప్రధాన కార్యదర్శి వి సతీష్‌జీ మాట్లాడుతూ సుఖమంటే ఏమిటో తెలియక కష్టాలనే చవిచూస్తూ దేశ సేవకు నిమగ్నమై దానినే జీవన కార్యంగా మలచుకున్న పండిట్ దీనదయాళ్ ఉపాధ్యాయ సేవలను కొనియాడారు. డాక్టర్ శ్యామ్‌ప్రసాద్ ముఖర్జీ మరణం తర్వాత జనసంఘ్ నామరూపాలు లేకుండా పోతుందని ఆశించిన వారి ఆలోచనలను తలకిందులు చేస్తూ పార్టీని దేశవ్యాప్తంగా పటిష్ఠపరచిన ఘనత దీనదయాళ్‌జీకి దక్కుతుందని సతీష్ జి తెలిపారు. ఈ సందర్భంగా పండిట్ దీనదయాళ్ ఉపాధ్యాయ జీవిత విశేషాలను అందరికి తెలియజేసారు.

బీజేపీ విశాఖపట్నం జిల్లా అధ్యక్షులు రవీంద్ర మాట్లాడుతూ జనసంఘ్‌లో చేరినప్పటి నుంచి మహారథియై పార్టీకి సారథ్యం వహించి, దేశ రాజకీయాలలో జనసంఘ్‌కు ప్రత్యేక స్థానాన్ని కల్పించడంలో క ృతక ృత్యులై 1967లో పార్టీ అఖిల భారత అధ్యక్షులైన పండిట్ దీనదయాళ్ ఉపాధ్యాయ కాలికట్‌లో జరిగిన అఖిల భారత జనసంఘ్ మహాసభలో భారత దర్శనాన్ని ప్రదర్శింపచేసి విశేష కీర్తి నార్జించారని కొనియాడారు. అతి సామాన్య కుటుంబంలో జన్మించి అసమాన్య వ్యక్తిగా ఎదిగిన అతి కొద్దిమంది మహనీయులలో పండిట్ దీనదయాళ్ ఒకరని, అటువంటి మహా తపస్వి కొంతమంది దుష్ట రాజకీయాలకు ఉత్తరప్రదేశ్‌లోని మొగల్ సరాయి రైల్వే స్టేషన్‌లో 1968 ఫిబ్రవరి 11న రైలు పట్టాల వద్ద అనుమానాస్పదంగా మ ృతి చెందడంతో లక్షలాది కార్యకర్తల హృదయాలు ఎంతో మనోవేదన చెందాయని తెలిపారు. బీజేపీ రాష్ట్ర పూర్వ అధ్యక్షులు పీవీ చలపతి రావు మాట్లాడుతూ పండిట్ దీనదయాళ్ ఉపాధ్యాయతో తనకు వున్న అనుబంధాన్ని తెలియజేసారు.

ఈ కార్యక్రమంలో మాజీ శాసనసభ్యులు పి విష్ణుకుమార్ రాజు, రాష్ట్ర కార్యదర్శి సాగి కాశీవిశ్వనాథ రాజు, రాష్ట్ర ఆర్గనైజింగ్ ప్రధాన కార్యదర్శి మధుకర్ మరియు ఇతర జిల్లా, మండల స్థాయి నాయకులు పాల్గొన్నారు.

## ఆర్థిక వృద్ధితో మెరుగైన ఉపాధి అవకాశాలు లభిస్తాయి

**-విద్య, పరిశోధన రంగాల్లో పెట్టుబడులు పెరగాలి - ఆర్‌జికెయుటి చాన్సలర్ ఆచార్య కె.సి రెడ్డి**



ఆంధ్రవిశ్వవిద్యాలయం : ఆర్థికవృద్ధి మెరుగ్గా ఉంటే ఉపాధి అవకాశాలు విస్తృతం అవుతాయని ఆర్‌జికెయుటి చాన్సలర్ ఆచార్య కె.సి రెడ్డి అన్నారు. మంగళవారం ఉదయం ఏయూ అర్థశాస్త్ర విభాగంలో నిర్వహించిన కేంద్రబడ్జెట్‌పై చర్చా కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్య, పరిశోధన రంగాల్లో పెట్టుబడులను పెంపొందించాల్సిన అవసరం ఉందన్నారు. ఆరోగ్య రంగానికి కేటాయింపులు అంతంత మాత్రంగానే ఉన్నాయన్నారు. చైనా పరిశోధన రంగంలో 300 మిలియన్ డాలర్ల పెట్టుబడులను పెట్టడం ద్వారా నూతన సాంకేతికతలను అభివృద్ధి చేసి పోటీని పెంచుతోందన్నారు. మధ్యతరగతి ప్రజలకు చేరే విధంగా 40 వేల కోట్లు కేటాయింపులు మంచి పరిణామమన్నారు. అభివృద్ధి క్రమంలో రియలెస్టేట్ రంగం పెరిగిందన్నారు. నిరుద్యోగం, ఎగుమతుల్లో క్షీణత, ఆర్థిక వృద్ధి మందగమనం ఆర్థిక వ్యవస్థలకు పెను సవాళ్లుగా పరిణమిస్తున్నాయన్నారు. ఇప్పటి వరకు జరిగిన ఆర్థిక సంస్కరణలు ఆశించిన స్థాయిలో వ్యవసాయ రంగానికి లబ్ధి చేకూర్చలేక పోయాయన్నారు. సంక్షేమ సమాజాన్ని నిర్మించే దిశగా కేంద్ర ప్రభుత్వం పనిచేస్తోందన్నారు. అందరికీ అభివృద్ధి ఫలాలు చేరాలనే లక్ష్యమం ఆహ్వానింపదగినదన్నారు. ఏయూ రిజిస్ట్రార్ ఆచార్య వి.క్రిష్ణమోహన్ మాట్లాడుతూ జిడిపి క్షీణత కొంత ఇబ్బందికరమైన అంశమని, దీని ప్రభావం అన్ని రంగాలపై దర్శనమిస్తోందన్నారు. వస్తుసేవలకు దేశంలో అంతర్గతంగా భారీ డిమాండ్ ఉందన్నారు.పర్యావరణ పరిరక్షణ, పర్యావరణ హిత విధానాలను అవలంభించడం స్వాగతించాల్సిన అంశమన్నారు. అభివృద్ధే తాకరమంత్రంగా బడ్జెట్ రూపకల్పన జరిగిందన్నారు. కార్యక్రమంలో విభాగాధిపతి ఆచార్య ఎం.ప్రసాద రావు, పూర్వ ఆచార్యులు కె.శ్రీరామ మూర్తి, ఆచార్య సి.సాంబమూర్తిలు బడ్జెట్‌పై ప్రసంగించారు. కార్యక్రమంలో పూర్వరిజిస్ట్రార్ ఆచార్య టి.భైరాగిరెడ్డి, విభాగ ఆచార్యులు, విశ్రాంత ఆచార్యులు, పరిశోధకులు,విద్యార్థులు పాల్గొన్నారు.

# విజయభాను సంపాదకీయం

## దయనీయ స్థితిలో ఎయిర్‌వేస్

జెట్ ఎయిర్‌వేస్ సంస్థ కార్యకలాపాలను కొనసాగించలేకపోవడం భారత విమానయాన రంగ దుస్థితికి అద్దం పడుతున్నది. దేశంలో విమానయాన రంగంలో ప్రైవేట్ సంస్థలను అనుమతించిన తర్వాత 1993లో జెట్ ఎయిర్‌వేస్ ప్రారంభమైంది. క్రమంగా ఇతర దేశాలకు కూడా విమానాలు నడిపే మొదటి భారతీయ ప్రైవేట్ సంస్థగా నిలిచింది. సంస్థ కష్టాల్లో పడటానికి ముందు 123 విమానాలు దేశ విదేశాల్లో 650 పర్యటనలు చేసేవి. ఒక వెలుగు వెలిగిన సంస్థ ఇంత దయనీయ స్థితికి మారడానికి కారణం చాలావరకు యాజమాన్య లోపమే అయినప్పటికీ, విమానయాన రంగ దుస్థితిని కూడా విస్మరించలేం. సంస్థ పరిస్థితి దిగజారడంతో రుణాలిచ్చిన బ్యాంకులు మెజార్టీ ఈక్విటీ తీసుకున్నాయి. పెట్టుబడులు పెట్టేవారి కోసం బిడ్డింగ్ ప్రక్రియను కూడా ప్రారంభించాయి. వచ్చే నెలలో ఏదో ఒకటి తేలుతుందనే అభిప్రాయం నెలకొన్నది. కానీ ఈలోగా విమానాలు ఎగురడానికి కావలసిన రోజువారీ నిధులు కూడా లేవు. ఇప్పటికే ఎనిమిది వేల కోట్ల రూపాయల మేర రుణభారం ఉన్నది. అత్యవసరంగా 400 కోట్ల రూపాయలు సమకూర్చాలన్న సంస్థ కోరికను బ్యాంకులు మన్నించలేదు. దీంతో సంస్థ బుధవారం తన చివరి విమానాన్ని నడుపుతున్నట్టు ప్రకటించింది. ఈ సంస్థ నిలిచిపోవడం వల్ల ఇరువై వేల మందికి పైగా ఉద్యోగస్థుల భవితవ్యం ఆందోళనకరంగా మారింది. మరోవైపు ప్రయాణ చార్జీలు పెరిగే అవకాశం ఉందని అనుకుంటున్నారు. సంస్థ యజమాని నరేశ్ గోయల్ అనుసరించిన తప్పుడు విధానాలే జెట్ ఎయిర్‌వేస్ పతనానికి కారణమని నిపుణులు అంటున్నారు. విమానయాన రంగం ఏటా 8.5 శాతం వృద్ధి చెందుతుందని కూడా అంటున్నారు. తక్కువ ధరతో కూడా ఇండిగో వంటి సంస్థలు నిలదొక్కుకుంటున్నాయి. నిజానికి ఈ పరిస్థితుల్లో విమానయానం ఉన్నత వర్గాలకు మాత్రమే పరిమితమా? మధ్య తరగతి ప్రయాణించగలదా? ఈ రంగాన్ని కృత్రిమంగా నెట్టుకురాకుండా మార్కెట్ సూత్రాల ప్రకారం నిలబడనీయాలంటే ఎటువంటి నియమ నిబంధనలు పెట్టాలె అనేది ప్రభుత్వం, సంబంధిత వర్గాలు చర్చించాలె. ప్రభుత్వం పాత్ర పరిమితమైనదే అయినప్పటికీ, వివిధరంగాల మనుగడ కోసం క్రియాశీల పాత్ర నిర్వహించవలసి ఉంటుంది. 2006లో ఎయిర్ సహారా సంస్థను స్వాధీనం చేసుకోవడానికి 500 మిలియన్ డాలర్ల మేర భారీ మొత్తాన్ని పెట్టిన నాటినుంచి సంస్థ కష్టాలు మొదలైనయి. ఈలోగా చౌక ఎయిర్‌లైన్స్ రంగంలో దిగడంతో వాటితో పోటీ పడలేకపోయింది. ఒంటెద్దు పోకడలతో గోయల్ ఎవరిమాట వినకపోవడం వల్ల నిర్వహణాపరమైన లోపాలు నెలకొన్నాయి. రూపాయి విలువ తగ్గడం, ఇంధన ధర పెరుగ డం వల్ల ఏర్పడిన పరిస్థితులకు తగినట్టుగా సర్దుబాటు చేసుకోలేకపోయింది. సంస్థాగత సర్దుబా ట్లు చేయడానికి బదులు అప్పులు చేస్తూపో యింది. క్రమంగా అప్పుల ఊబిలో కూరుకుపోయింది. ప్రభుత్వం ఈ సంస్థ మనుగడకు సహకరించింది. అయితే ఈ సహకారాన్ని ఆసరాగా తీసుకొని తన రెక్కలపై ఎగురడానికి ప్రయత్నించలేదు. జెట్ ఎయిర్‌వేస్ పరిస్థితి విషమించిన తర్వాత మెజార్టీ ఈక్విటీ తీసుకున్న బ్యాంకులు అత్యవసర నిధులను మాత్రం ఇవ్వలేదు. ఎవరో ఒక ఇన్వెస్టర్ ముందుకువచ్చే సూచనలు ఉంటే తప్ప బ్యాంకులు కొద్ది మొత్తమైనా పెట్టడానికి ముందుకురావు. సంస్థ పునరుద్ధరణకు కచ్చితమైన సూచనలు కనిపించకపోతే ఎంత పెట్టినా నీళ్లలో పోసినట్టే. ఈ పరిస్థితులలో కేంద్ర ప్రభు త్వం పాత్ర ఏమిటనే ప్రశ్న తలెత్తుతున్నది. ప్రభు త్వం ఆదుకోవాలనగానే, ప్రజల సొమ్ముతో ఆ సంస్థ భారాన్ని మోయాలని కాదు. కానీ జెట్ ఎయిర్‌వేస్ వంటి పెద్ద వ్యాపారసంస్థ పరిస్థితి దిగజారుతున్నదనేది ఎంతోకాలంగా గోడమీద రాసినట్టు కనిపిస్తూనే ఉన్నది. ఒక పెద్ద సంస్థ మునిగిపోతుంటే కాపాడటానికి ప్రయత్నించాల్సింది. 1980-90 దశకాల్లో ఆర్థిక విధానాలలో మార్పులు వచ్చిన తర్వాత ప్రభుత్వానికి పరిశ్రమలను కాపాడవలసిన భారం లేకపోయినా, పారిశ్రామిక రంగాన్ని బలపేతం చేయవలసిన బాధ్యత ఉంటుంది. బ్యాంకుల ద్వారా చొరవ తీసుకోవడం ఒక అంశం. ఇంతకుమించి సంబంధిత వర్గాలతో చర్చించి ఏదో మార్గం అన్వేషించడానికి చురుకైన పాత్ర పోషించవచ్చు. పరిస్థితి ముదిరింద ని తెలువగానే ఏదో ఒక అత్యవసర సమావేశం ఏర్పాటుచేసి చేతులు దులుపుకుంటే సరిపోదు. జెట్ ఎయిర్‌వేస్ మాత్రమే కాదు, మొత్తం విమానయానరంగం అంతంతమాత్రంగా నడుస్తున్నది. భారత్‌లో ఎయిర్‌లైన్ వ్యాపారమే గిట్టుబాటు వ్యవ హారం కాదనే అభిప్రాయం ఉన్నది. విజయ మాల్యాకు చెందిన కింగ్‌ఫిషర్ ఎయిర్‌లైన్స్ 2012లో మూతపడ్డది. దక్కన్, సహారా కూడా కుప్పకూలాయి. స్పైస్ జెట్ అటుఇటు పడి లేచింది.

## మూడు రాజధానుల నిర్ణయానికి మద్దతు

శ్రీకాకుళం : రాష్ట్ర ముఖ్యమంత్రి మూడు రాజధానుల ప్రకటనకు మద్దతునిస్తూ శ్రీకాకుళం వై.యస్.ఆర్.సి.పి బి.సి. సెల్ అధ్యక్షులు సురంగి మోహనరావు, ఇతర కార్యవర్గ సభ్యులు మంగళవారం జిల్లా కలెక్టర్ జె నివాస్ కు కలెక్టర్ కార్యాలయంలో వినతిపత్రం సమర్పించారు. మూడు రాజధానుల నిర్ణయం వలన శ్రీకాకుళము జిల్లాతోపాటు ఉత్తరాంధ్రలోని విజయనగరము, విశాఖపట్నం జిల్లాలో ఎక్కువగా ఉన్న వెనుకబడిన తరగతుల ప్రజలకు ఉపయుక్తంగా ఉంటుందని వినతిపత్రంలో పేర్కొన్నారు.

శ్రీకాకుళము జిల్లాలో 80% వరకు బి.సి. జనాభా ఉందని, ఇప్పటి వరకు ఒక ప్రాంత అభివ ృద్ధికి ద ృష్టి కేంద్రీకరించి పరిపాలన సాగించడం జరిగిందని తద్వారా రాష్ట్రములోని అన్ని ప్రాంతాలలో సమానంగా అభివ ృద్ధి జరగలేదని వివరించారు.

ఈ తరుణములో అధికారములోకి వచ్చిన వై.యస్. జగన్మోహన్ రెడ్డి ముఖ్యమంత్రి అయిన తరువాత రాష్ట్రంలోని అన్ని జిల్లాలు సమానంగా అభివ ృద్ధి చెందాలి అని ఒక మంచి నిర్ణయము తీసుకొని విశాఖపట్నంతో పాటు,కర్నూలు,అమరావతిని మూడు రాజధానులుగా ప్రకటించుట జరిగిందని తెలిపారు.

ఈ నిర్ణయాన్ని శ్రీకాకుళముజిల్లా వై.యస్.ఆర్.సి.పి బి.సి. విభాగము తరుపున ఆహ్వానిస్తూ, సమర్థిస్తూ మద్దతును తెలియజేస్తు న్నామని పేర్కొంటూ మూడు రాజధానులు పరిపాలన వికేంద్రీకరణానికి శ్రీకాకుళం వై.యస్.ఆర్.సి.పి. బి.సి. విభాగము మద్దతిస్తున్నట్లుగా ప్రభుత్వానికి తెలియజే యవలసినదిగా విజ్ఞప్తి చేస్తూ జిల్లా కలెక్టర్ కు వినతిపత్రం సమర్పించారు. ఈ నిర్ణయము వలన శ్రీకాకుళం జిల్లా అన్ని విధాలుగా అభివ ృద్ధి చెందగలదని భావిస్తున్నామని వివరించారు. జిల్లా కలక్టర్ ను కలిసినవారిలో సురంగి మోహన రావుతో పాటు మామిడి శ్రీకాంత్, అందవరపు సూరిబాబు, రత్నాల నరసింహ మూర్తి,సాధు వైకుంఠం, చౌదరి సతీష్,మెంటాడ స్వరూప్,రౌతు సూర్యనారా యణ,కలగా శ్రీనివాస్,కె ఎల్ ప్రసాద్,మాధవరావు,సి హెచ్ భాస్కర్,లంకాల బాలక ృష్ణ తదితరులు ఉన్నారు.



గ్రేటర్ విశాఖ 27వవార్డు భీమ్‌నగర్, కృష్ణగార్డెన్ నగర్ సచివాలయంలో అమ్మ ఒడి, రేషన్ కార్డులు, పింఛన్లు సమస్యలపై ఇన్‌ఛార్జి నళినితో మరియు సూర్యాబాగ్, రంగస్ట్రీట్, మాధవస్ట్రీట్ ఇన్‌ఛార్జి బాలతో మాట్లాడుతున్న 27వవార్డు అధ్యక్షులు దొడ్డి బాపూ ఆనంద్



పరవాడ మండలములో గల అమ్మ ఒడి సంబంధించి పెండింగ్‌లో ఉన్న దరఖాస్తులు అన్ని (కరెంట్ బిల్లులు, ల్యాండ్, ఫోర్‌వీలర్) మొదలగునవి నవ శకం సంబంధించిన వెల్ఫేర్ అసిస్టెంట్ లాగిన్‌లో ఇచ్చి ఉన్నారని మండల విద్యాశాఖ అధికారిణి ఎమ్.సునీత తెలిపారు. లబ్దిదారులు ఎవరైనా ఉంటే వెల్ఫేర్ అసిస్టెంట్స్ వారిని సంప్రదించాలని ఈ సందర్భంగా అమె కోరారు.

## లబ్ధిదార్లుకు పెన్షన్లు అందజేయండి

- మండల టీడీపీ హయాంలో నిరసనలు - పెందుర్తి టీడీపీ ఇంచార్జి బండారు



పరవాడ : వైసీపీ ప్రభుత్వము లబ్దిదార్లుకు చెల్లించవల్సిన పెన్షన్లును వెంటనే చెల్లించాలనీ కోరుతూ మండలటిడిపి ఆధ్వ ర్యంలో సోమవారము నిరసనలు చేపట్టారు. తహశీల్దార్ కార్యాలయం ఎదుట శిభరము ఏర్పాటూచేసి నినాదాలూ చేశారు. ఈ కార్యక్రమాన్నీ ఉద్దేశించి నియోజకవర్గ టిడిపి ఇంచార్జి బండారుఅప్పలనాయుడు మాట్లడుతూ రాష్ట్రప్రభుత్వము నిరంకుశపాలన అందిస్తుందనీ తెలిపారు. పరవాడ మండల ములో 425మంది పెన్షన్లును తీసివేసారునిబతెలిపారు. ఈలబ్దిదార్లు పెన్షన్లును మరల తిరిగిపున:రిద్దించాలనీ అయన కోరారు.

ఈ కార్యక్రమంలో మాజీ జడ్పిటిసి జగన్నాదరావు, మాజీఎంపిపి మాసవరపు అప్పలనాయుడు, అనకాపల్లి మార్కెట్ కమిటి మాజీ వైస్ చైర్మన్ కన్నూరువెంకటరమణ, మాజీసర్పంచ్‌లు గోర్లి కనకారావు,బొండాతాతారావు, అట్టాసన్యాశి అప్పారావు, 56వ వార్డు ఇంచార్జి రౌతుశ్రీనువాసురావు, జిల్లా తెలుగు యువత అర్గనైజింగ్ కార్యదర్శి వియ్యపుచిన్నా, మాజీ ఎంపిటిసి సభ్యులు గోర్లిశ్రీనువాస్ ,మాజీ వైస్ సర్పంచ్ బుగిడిగోవిందరావు, రొంగలి గోపాలక ృష్ణ, వెన్నల సన్యాశినాయుడు (అభి) మరియు అదికసంఖ్యలో నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## కవి సమయం

### ‘ప్రేమ’

సృష్టిలో తీయనిది ప్రేమోనోయ్
అనంతమైనది, అద్భుతమైనది ప్రేమ
ప్రపంచం అంతా ప్రేమమయం
సముద్రం నుండి అలలు
చంద్రుని నుండి వెన్నెల
సూర్యుని నుండి కిరణాలు
దైవం నుండి ప్రేమ దివ్యలీల
కర్మశ హృదయాన్ని మార్చే శక్తి
ప్రేమే సృష్టికి మూలం, జీవనాధారం
ప్రేమే ధర్మం, ప్రేమే భాష్యం
ప్రేమే కావ్యం, ప్రేమే సర్వశ్వం
ఎన్నటికీ మారనిది, త్యాగం కలిగి
ప్రతి ఫలాన్ని ఆశించనిది
నిత్యము, సత్యము, శాశ్వతము

...కవితా రచన
సి.ప్రతాప్

## పంచాంగం

మాసం : మాఘ; తిథి : తదియ ఉ.7.14; చవితి తె.4.51; రా.వ.12.14ల 1.43. బుధవారం 12-02-2020

**మేషం** : దూర ప్రయాణాలు చేస్తారు. శరీర వత్తిడి, అలసటి ఎక్కువగా ఉంటుంది. స్త్రీలు షాపింగ్ వ్యవహారాలలో అపరిచిత వ్యక్తులపట్ల మెళుకువ అవ సరం. పత్రికా సంస్థలలోని వారికి పనిభారం, విశ్రాంతి లోపం వంటి చికాకులు అధికం. నిర్మాణ పనులలో జాప్యం, అధిక వ్యయం వల్ల ఆందోళనకు గురవు తారు. రావలసిన ధనం వాయిదాపడుట వల్ల ఆందోళనకు గురవుతారు.

**వృషభం** : సమయానికి నిద్రా, భోజనం ఉండదు. దీర్ఘరోగులు మాత్రం జాగ్రత్త అవసరం. నిరుద్యోగులకు ఉపశమనం కలుగుతుంది.

**మిథునం** : తఉద్యోగులకు పై అధికారుల వత్తిడి కలుగుతుంది. దూరపు బంధువులతో ఇష్టాగోష్టి చేస్తాడు. విందు, వినోద కార్యక్రమాల్లో పాల్గొంటారు.

**కర్కాటకం** : నూతన వ్యాపారాలు చేయువారి వ్యవహారాలు అనుకూలించును. అవసరాలకు అనుకున్న సమయానికి ధనం చేతికి అందు తుంది. పాత సన్నిహితులను కలుసుకుంటారు. రాజకీయ నాయకులకు అనుకూలం. ఆరోగ్యం బాగుంటుంది.

**సింహం** : ఆర్థిక విషయాల్లో ప్రోత్సాహకరంగా ఉంటుంది. రుణాలు మంజూరు అగును. బిందువుల కొరకు విలువైన వస్తువులను కొంటారు. సన్నిహితులతో కలిసి విందు, వినోద కార్యకలాపాలు సాగిస్తారు.

**కన్య** : హోటల్, కేటరింగ్ రంగాల్లోవారు పని వారితో ఇబ్బందులు ఎదుర్కొంటారు. ఆలయ సందర్శనాలలో ఇబ్బందులను ఎదుర్కొంటారు. కోర్టు వాదోపవాదాల్లో ప్లీడర్లు విజయం సాధిస్తారు. మీ శ్రీమతి సహాయం లేనిదే మీ సమస్యలు పరిష్కారం కావని గ్రహించండి. ఇతరుల మెప్పుకోసం శ్రమాధిక్యత, ఒత్తిడి ఎదుర్కొనవలసివస్తుంది.

**తుల** : ప్రయాణాల లోనూ, బ్యాంక్ వ్యవహారాలలోను ఇబ్బందులను ఎదుర్కొంటారు. పత్రికా, ప్రైవేటు రంగాల వారికి ఆర్థిక ప్రగతితో కూడిన అవకాశాలు లభిస్తాయి. రావాణా రంగాలలోని వారికి చికాకులుతప్పవు. బంధువుల రాకతో గృహంలో సందడి కాన వస్తుంది. పెట్టుబడుల విషయంలో పునరాలోచన చాలా అవసరం.

**వృశ్చికం** : కాంట్రాక్టర్లకు బిల్లులు మంజూరవుతాయి. మీరు అనుకున్న సాహసో పేతమైన నిర్ణయాలు మంచి ఫలితాలనిస్తాయి. వ్యాపారాల్లో నిలదొక్కు కోవటానికి మరింతగా శ్రమించవలసి ఉంటుంది. ఉద్యోగస్తులకు పై అధికారుల నుంచి ఒత్తిడి, చికాకులను ఎదుర్కొంటారు. ప్లీడర్లకు, ప్లీడరు గుమస్తాలకు, వైద్యులకు అను కూలత

.**ధనుస్సు** : స్థిరాస్థులు విక్రయించాలనే ఆలోచన విరమించు కోవడం మంచిది. విద్యార్థులకు మిత్రబృందాల వల్ల సమస్యలు తలెత్తే ఆస్కారం ఉంది మెళకువ వహించండి. బ్యాంకు వ్యవహారాలలో అపరిచిత వ్యక్తులపట్ల మీ కృషికి తగిన ప్రతిఫలం ఉంటుంది. స్త్రీలతో అతిగా సంభాషిం చటం వల్ల అపార్థాలకు గురికావలసి వస్తుంది.

**మకరం** :వృత్తిపరమైన సమా వేశాలకు అనుకూలం. లక్ష్యసాధనకు మీరే చేసే ప్రయత్నాలు ఫలిస్తాయి. న్యాయ, బోధన కళారంగాల వారికి శ్రమకు తగిన ప్రతిఫలం లభిస్తుంది. దీక్షా పట్టుదలతో అనుకున్న లక్ష్యం సాధిస్తారు. వ్యాపారాల్లో భాగస్వామి సహాయ సమకారం లభిస్తుంది.

**కుంభం** : రాజకీయ, సినీరంగ కళాకారులకు శుభప్రదం. మీ ప్రతిభకు గుర్తింపు లభిస్తుంది. దూర ప్రయాణాలకు సంబంధించి ప్రయత్నాలు ఫలిస్తాయి. దీర్ఘకాలంగా వాయిదాపడిన పనులు పూర్తిఅగును. పై అధికారుల మన్నలు పొందుతారు. **మీనం** : శారీరక శ్రమ, అకాల భోజనం వల్ల ఆరోగ్యం మందగిస్తుంది. ప్రియ మైన వ్యక్తులను కలుసుకుంటారు. ఉద్యోగ స్తులకు పెండింగ్ పనులపై దృష్టి సారి స్తారు. ఆలయాలను సందర్శిస్తారు. స్టాక్ మార్కెట్ రంగాల వారి అంచనా నిరుత్సా హపరుస్తాయి. ఏ విషయంలోను హామీ ఇవ్వకుండా లౌక్యంగా దాటవేయండి..

# చందన రూపుడు... సింహాచలేశుడు

## సంకీర్తన



దేశంలోని అన్ని నారసింహ క్షేత్రాల్లో విశాఖపట్నం జిల్లాలోని సింహాచలం క్షేత్రం అతి ప్రాచీనమైనది. ఆంధ్రప్రదేశ్‌లోని ప్రసిద్ధ విశాఖపట్నం నగరానికి 11 కి.మీల దూరంలో తూర్పు కనుమల్లోని సింహగిరిపై సముద్రమట్టానికి 800 అడుగుల(244మీ)ఎత్తున ప్రశాంత వాతావరణంలో శ్రీవరాహ లక్ష్మీ నృసింహ స్వామి ఆలయం ఉంది. ఇక్కడ స్వామి స్వయంభువుగా వెలిశారు. సింహాచలం ప్రముఖ హిందూ పుణ్యక్షేత్రంగా ఉంది. విశాఖ పరిసర ప్రాంతాలతో పాటు ఉత్తరాంధ్ర, ఒడిశా ప్రాంత భక్తులంతా సింహాద్రి అప్పన్నగా పిలుచుకునే వరాహ లక్ష్మీ నరసింహస్వామి ఇక్కడ కొలువై ఉన్నాడు. నిత్యం చందనంతో కప్పబడి కనిపించే ఈ స్వామి నిజరూప దర్శన సమయాన్ని చందన యాత్ర లేదా చందనోత్సవం అని అంటారు. ఇది ప్రతి సంవత్సరం వైశాఖ శుద్ధ తదియ (మే నెలలో) వస్తుంది.

ఆలయ చరిత్ర-స్థల పురాణం

స్వయంభూన సింహాచల శ్రీవరాహ లక్ష్మీ నృసింహస్వామి వారికి ఇక్కడ 11వ శతాబ్దంలో ఆలయాన్ని నిర్మించినట్లు స్థలపురాణం బట్టి తెలుస్తోంది. కళింగ శైలిలో నిర్మించిన ఈ ఆలయం అదుతేమైన శిల్ప కళ, అందమైన గోపురాలతో భక్తులకు కనువిందు చేస్తుంది. ఆలయంలో పలు చారిత్రక సందరాల్లో వేసిన శిలా శాసనాలు చారిత్రక పరిశోధకులను ఆకర్షిస్తాయి. సత్యకాలంలో వేదాలు అపహరించిన హిరణ్యాక్షుడిని సంహరించిన వరాహ అవతారం, ఆ తర్వాత యుగంలో హరి ద్వేషంతో.. భక్తులను హింసించిన హిరణ్యకశిపుని వధించిన న ృసింహావతారాల కలయికగా.. స్వామి ఇక్కడ వరాహ న ృసింహ స్వామిగా స్వయం వ్యక్తమయ్యారు. పాంచరాత్ర ఆగమ శాస్త్రం ప్రకారం ఇక్కడ రోజూ నాలుగు వేదాలు, నాలాయిర దివ్య ప్రబంధాలు, పురాణాలు స్వామి వారి సన్నిధిలో పారాయణ చేస్తారు. ఇది దక్షిణ భారతదేశంలోని ముఖ్యమైన వైష?వ పుణ్యక్షేత్రాల్లో ఒకటి. తిరుపతి తర్వాత అత్యధిక ఆదాయం (రూ.52 కోట్లు)కలిగిన దేవాలయమిదే. ఏడాది మొత్తంలో 12 గంటలు మాత్రమే దేవుడి నిజరూప దర్శనం భక్తులకు లభిస్తుంది. శ్రీవరాహ లక్ష్మీ న ృసింహస్వామి వారు ఏడాదిలో 364 రోజులు సుగంధ భరిత చంద నంతో కప్పబడి ఉంటారు. భక్తులకు నిత్యం దర్శనం ఇచ్చేది.. ఈ చందన అవ తారంలో వుండే స్వామి వారే. ఏటా ఒక్క వైశాఖ శుద్ధ తదియ నాడు మాత్రమే.. అర్థరాత్రి నుంచి మరుసటి రోజు మధ్యాహ్నం వరకూ ఆ నిజరూప దర్శనం ఉంటుంది. స్వామి వారి నుంచి తొలగించిన గంధాన్ని చందన ప్రసా దంగా భక్తులకు అందజేస్తారు. అలాగే గిరి ప్రదక్షిణ కూడా ఇక్కడ ప్రత్యేకంగా జరిగే ఉత్సవం. మిగతా సమయాల్లోనూ ఎంతో రద్దీగా ఉండే సింహాచలం ఆలయం ఈ రెండు సందరాల్లో ఆంధ్ర, తెలంగాణ, ఒడిశా, పశ్చిమ బంగా, ఛత్తీస్‌గఢ్ తదితర రాష్ట్రాల నుంచి తరలివచ్చే లక్షల మంది భక్తులతో మరింత రద్దీగా మారుతుంది. ఈ సందర్భంగా ప్రత్యేక ఆర్జిత సేవలు ఉంటాయి. ఆలయంలో కప్ప స్తంభాన్ని ఆలింగనం చేసుకొని కోరికలు కోరుకుంటే అవి తీరుతాయనేది భక్తుల విశ్వాసం.



**DISTANCE EDUCATION**
A.U. డిస్టెన్స్ ఎడ్యుకేషన్‌లో B.A, B.Com. అడ్మిషన్లు జరుగుచున్నవి మరియు డిగ్రీ రెగ్యులర్‌లో చదివి Discontinued లేదా Fail అయిన సబ్జెక్టులను నవంబర్‌లో పూర్తి చేసుకోవచ్చు.
అడ్మిషన్లు చివరి తేది : 24-02-20
90145 48285
78423 53237

**CHANGE OF NAME**
I, CHIKKAM GOPALALAKSHMI (Old name) W/O.GURRALA BOBBY, R/O. Flat no-402, Sai varun vihar, Road no-2, Sathavahananagar, Near Annapurna theatre, Kurmannapalem, Duvvada, Visakhapatnam. Changing my name from CHIKKAM GOPALALAKSHMI (Old name) to GURRALA SURYA VENKATA GOPALA LAKSHMI (NEW NAME), henceforth I am being called as GURRALA SURYA VENKATA GOPALA LAKSHMI (NEW NAME) for all purposes.

## ఆశాజనకంగా నువ్వుపంట

కోటవురట్ల : మండలంలో నువ్వు పంట ఆశాజనకంగా ఉంది. తక్కువ పెట్టుబడి, తక్కువ కాలంలో ఫలసాయం వచ్చే దీని రైతులు ఆసక్తి చూపుతున్నారు. మండలంలో సుమారు 80 హెక్టార్లలో నువ్వు పంట సాగవుతోంది. పాముల వాక, కొడవటిపూడి, అక్బా హేబ్‌పేట, చినబడ్డేపల్లి, నీలి గుంట, రామచంద్రపాలెం గ్రామాల్లో ఇది అధికంగా సాగులో ఉంది. ఎకరాకు సుమారు రూ.8 వేలు పెట్టుబడి కాగా 3 నెలల్లో సుమారు రూ.30వేలు వరకు ఆదా యం వస్తుంది. దాంతో పలువురు రైతులు నువ్వుల పంటను సాగు చేస్తున్నారు.

# ఆరిలోవ అడవిలో రోడ్డు వెడల్పు చేయాలి


ధర్నా చేస్తున్న సిపిఐ నాయకులు

గొలుగొండ : నర్సీపట్నం నుండి కేడిపేట రోడ్డులో ఆరిలోవ అడవిలో రోడ్డు వెడల్పు చేయాలని కోరుతూ సిపిఐ పార్టీ ఆధ్వర్యంలో ఆర్లిలోవ ప్రాంతంలో రాస్తారోకో నిర్వహించారు. ఈ సందర్భంగా సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు మాకిరెడ్డి రాము నాయుడు, జి.గురుబాబు మాట్లాడుతూ కేడిపేట నుండి నర్సీపట్నం పోవు రోడ్డు మార్గంలో ఆరిలోవలో సుమారు మూడు కిలో మీటర్లు రోడ్డు వెడల్పులు లేకపోవడం వల్ల రోడ్డు అంచులు అడుగు అడుగున్నర ఇరుకుపోయి ఉందన్నారు. నిరంతరం వాహనాలు రద్దీగా ఉన్న ఈ రోడ్డులో బస్సులలో స్కూల్ పిల్లలు, ప్రయాణికులు, ద్విచక్ర వాహనాలు, ఆటోలు తప్పించుకునే క్రమంలో ప్రమాదాలు జరిగి చాలా మందికి కాళ్లు చేతులు విరిగి వికలాంగులవుతున్నారన్నారు. తలకి బలమైన దెబ్బతగిలి మృతి చెందిన వారు ఉన్నారన్నారు. గతంలో గొలుగొండ పోలీస్ స్టేషన్‌లో పని చేస్తున్న ఇద్దరు పోలీసులు మృతి చెందిన సంఘటనలు ఉన్నాయన్నారు. ఈ సమస్య పరిష్కారం కోసం అనేక సార్లు ఆర్‌అండ్‌బి అధికారులకు తెలియజేయడం జరిగిందన్నారు. ఫారెస్టు వారు పర్మిషన్ ఇవ్వకపోవడం వలన రోడ్డు పనులు చేయలేకపోతున్నామని చెప్పడం సిగ్గు చేటన్నారు. ఆర్‌అండ్‌బి వారిని ఫారెస్టు వారిని సమన్వయం చేయాల్సిన బాధ్యత ప్రభుత్వానికి ఉందన్నారు. అలాగే జిల్లేడిపూడి, డౌంకాడ, పూసట్లపాలెం గ్రామాల గిరిజన ప్రాంతాలైన ఫారెస్టుమార్గం మధ్యలో వారి గ్రామాలకు వర్షాకాలంలో గర్భిణీలు అనారోగ్యంతో బాధపడేవారు ఆ దారి నుండి అనేక ఇబ్బందులు పడుతూ ఆసుపత్రులకు వెళ్లాల్సి వస్తోందన్నారు. ప్రజాప్రతినిధులు, అధికారులు వెంటనే స్పందించి ఈ సమస్య పరిష్కారం చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం జిల్లా కార్యదర్శి మేకా సత్యనారాయణ, ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్షులు జి.రాధాకృష్ణ, ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి జి.ఫణీంద్రకుమార్, గిరిజన సమాఖ్య మండల కార్యదర్శి ఎస్.చిరంజీవి, వ్యవసాయ కార్మిక సంఘం మండల కార్యదర్శి కిల్లాడ అప్పలనాయుడు, ఏఐవైఎఫ్ మండల నాయకులు ఎస్.గౌరీ, మర్రి అప్పలనాయుడు తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధి పని దినాల
# లక్ష్య సాధనకు చర్యలు

కోటవురట్ల : ఈ నెల నుంచే ఉపాధి కూలీలకు వేసవి అలవెన్స్‌ను ప్రభుత్వం మంజూరు చేసినట్లు ఏపిఒ నాగరాజు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన స్థానిక విలేకరులతో మాట్లా డుతూ పని దినాల లక్ష్య సాధన పూర్తి చేసేందుకు చర్యలు తీసుకుంటున్నామన్నారు. ప్రస్తుతం వ్యవసాయ పనుల, చెరకు నరకడం వంటి పనులు జరుగుతున్నాయని చెప్పారు.

## ఫీల్డ్ అసిస్టెంట్ గోవిందరావు సస్పెండ్

మాకవరపాలెం : తామరం ప్రాథమిక సహకార సంఘంలో పని చేస్తున్న ఫీల్డ్ అసిస్టెంట్ శీరంరెడ్డి గోవిందరావును సస్పెండ్ చేస్తున్నట్లు పిఎసిఎస్ అధ్యక్షుడు పాశపు నాగేశ్వరరావు అన్నారు. ఈ సందర్భంగా ఆయన స్థానిక విలేకరులతో మాట్లాడుతూ ఈ నెల 4వ తేదీన శీరంరెడ్డి గోవిందరావు ఇంటితో పాటు ఆయన బంధువుల ఇళ్లల్లోని ఆదాయానికి మించిన ఆస్తులు ఉన్నాయని, ఏసిబి అధికారులు దాడులు చేసి అరెస్టు చేశారన్నారు. ఈ నేపథ్యంలోనే 6వ తేదీన గోవిందరావును సస్పెండ్ చేస్తూ యలమంచిలి డిప్యూటి రిజిస్ట్రార్ ఆదేశాలు జారీ చేసినట్టు తెలిపారు. సస్పెక్షన్ ఆర్డర్‌పై కొన్ని సంతకాలు చేయడంతో సమాచారం ఇప్పటి వరకు ఇవ్వలేకపోయామన్నారు.

## చమ్మచింత పాఠశాల హెచ్‌ఎంకు అవార్డు

నాతవరం : మండలంలోని చమ్మచింత ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయుడు కాశపు సత్యనారాయణను గ్రీన్ ఇండియా సొసైటీ రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయ అవార్డుతో సత్కరించారు. ఈ మేరకు హైదరాబాద్‌లో ఈ అవార్డు అందుకున్నారు. ఈ సందర్భంగా సత్యనారాయణను పలువురు అభినందించారు.

## ఆంగ్ల భాషపై పట్టు సాధించడానికి
# వృత్యంతర శిక్షణా కార్యక్రమం


మాట్లాడుతున్న మురళీమోహన్‌రావు

మాకవరపాలెం : ఆంగ్లభాష పై పట్టు సాధించడానికి ఉపాధ్యాయులకు వృత్యంతర శిక్షణా కార్యక్రమాలు ప్రారంభించడం జరిగిందని స్టేట్ రిసోర్స్ పర్సన్ ఎం.మురళీమోహన్‌రావు అన్నారు. రెండో విడత వృత్యంతర శిక్షణా కార్యక్రమంలో పరిశీలకుడుగా వచ్చిన ఆయన ఉపాధ్యాయులతో మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా ప్రభుత్వ పాఠశాలలో వచ్చే సంవత్సరం నుండి ప్రవేశపెట్టి ఆంగ్ల మాధ్యమం కొరకు ప్రతీ ఉపాధ్యాయుడు ఆంగ్ల భాష మాట్లాడానికి తగిన నైపుణ్యములు సాధించాలన్నారు. కోర్సు డైరెక్టర్ టివి.రమణ మాట్లాడుతూ కృత్యార్ధ బోధన చేయుట ద్వారా విద్యార్థులలో మంచి నైపుణ్యాలు సాధించవచ్చునన్నారు. రాధారాణి మాట్లాడుతూ ఇచ్చుట నేర్చుకున్న దానిని తర్వాత గదిలో ప్రదర్శించినప్పుడే శిక్షణ పొందిన ఉపాద్యాయుల ప్రతిభ తెలుస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో డిఆర్‌సిలు ఎం.శేషగిరిరావు, కె.రాము, కెవిజికె.మూర్తి, ఆర్‌జివి.ప్రసాద్, చంద్రశేఖర్, సిఆర్పీలు అరుణ, ప్రసాద్, 50 మంది ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# ప్రమాదకర ప్రదేశాల్లో ఇంటి స్థలాలు ఇవ్వవద్దని వినతి


ఆర్డీవోతో మాట్లాడుతున్న జనసేన నాయకులు

నర్సీపట్నం : ప్రమాదకర ప్రదేశాల్లో ఇంటి స్థలాలు ఇవ్వవద్దని జనసేన నియోజకవర్గ నాయకులు రాజాన వీరసూర్యచంద్ర మంగళవారం నర్సీపట్నం ఆర్డీవో కె.లక్ష్మీశివజ్యోతిని కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా సూర్యచంద్ర మాట్లాడుతూ నర్సీపట్నం నియోజకవర్గ పరిధిలో గల నాతవరం మండలం చెర్లోపాలెం పంచాయతీ లక్ష్మీపురం గ్రామంలో 382౬6 సర్వే నెంబరు పక్కనే ఒఎన్‌జిసి గ్యాస్ పైపులైన్, ఏలేరు ఎడమ కాలువ పరిసర ప్రాంతం కావడంతో ఈ ప్రాంతంలో ఇళ్ల స్థలాలు ఇవ్వడం వలన భవిష్యత్‌లో గ్యాస్ పైపులైన్ లీకేజీ ప్రమాదం అయ్యే అవకాశం ఉందన్నారు. అలాగే వరదలు సంక్రమించినప్పుడు నీటిలో ఆ ప్రాంతమంతా జలమయం కావచ్చునన్నారు. ఈ విషయాలను పరిగణలోనికి తీసుకొని స్థల సేకరణ చేయాలన్నారు. ఇక్కడ ఇళ్ల స్థలాలు ఇచ్చే నిర్ణయం ఉపసంహరించుకొని పార్వతీపురం గ్రామాన్ని కలుపుకొని 18 ఎకరాల వరకు నిరుపయోగంగా ఉందని, ఈ స్థలంలో ఇళ్ల స్థలాలు ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు వూడి కళ్యాణ్ చక్రవర్తి, వాకా రమణ మూర్తి(జానీ), కొప్పాక కళ్యాణ్, నల్లబెల్లి నాగరాజు పాల్గొన్నారు.

# రూ.1.27 కోట్లతో గ్రామాల్లో డ్రైనేజీ పనులు

గొలుగొండ : మండలంలోని పలు గ్రామాల్లో డ్రైనేజీ వ్యవస్థ ఏర్పాటుకు రూ.1.27 కోట్లు మంజూరైనట్టు ఆర్‌డబ్ల్యూఎస్ జేఈ పివిఎల్‌ఎన్.ప్రకాష్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన స్థానిక విలేకరులతో మాట్లాడుతూ నాలుగు గ్రామ సచివాలయ పరిధిలో గల గ్రామాల్లో ఈ నిర్మాణాలు చేపట్టనున్నామన్నారు. ఇందుకు గొలుగొండలో రూ.33లక్షలు, పప్పుశెట్టిపాలెంలో రూ.29లక్షలు, చీడిగుమ్మలలో రూ.33లక్షలు, పాకలపాడులో రూ.32లక్షలు ఖర్చు చేయనున్నట్టు చెప్పారు. త్వరలో పనులు ప్రారంభిస్తామన్నారు.

### ఐబాకో ఐస్‌క్రీం కేక్స్, చాకొలేట్స్‌తో వాలంటైన్స్‌డేని వేడుకగా జరుపుకోండి

విశాఖపట్నం : తన ఖాతాదారుల కోసం ప్రత్యేకమైన, ఆనందకరమైన ఐస్‌క్రీంలని రూపొందించేదిగా పేరుపడిన ఐబాకో, ఈసారి వాలంటైన్స్ డే కోసం ప్రత్యేకమైన ఐస్ క్రీం కేక్ ని రూపొందించింది.ఐబాకో వారి 'బెర్రీ వెనిల్లా వండర్'తో ప్రేమపూరిత వాతావరణాన్ని ఆస్వాదించండి. తాజా స్ట్రాబెర్రీలు, క్రీమి వెనిలా ఐస్ క్రీల చక్కటి మిశ్రమంతో తయారైన ఈ బెర్రీ వెనిలా వండర్ ఎటువంటి సందర్భానికైనా తగినట్టుగా ఉంటుంది.ఈ ప్రేమపూరిత సందర్భంగా.. ప్రతి దుకాణంలోనూ ఒక ప్రత్యేకమైన సెల్ఫీ బూత్ ని ఏర్పాటు చేస్తోంది. వినియోగదారులు తమకు ఇష్టమైన వారితో కలిసి ఇక్కడ విలువైన ఇన్‌స్టాగ్రాం ఫోటోలు తీసుకోవచ్చు.

## డైట్‌లో ఉపాధ్యాయులకు శిక్షణా తరగతులు నేడు రేపు

భీమునిపట్నం: ప్రభుత్వ జిల్లా విద్యా శిక్షణా సంస్థ డైట్ లో బుదవారం, గురువారం జిల్లాలో ఎంపిక చేసిన ఐదు ప్రభుత్వ మోడల్ పాఠశాలలోని ఉపాద్యాయులకు శిక్షణా తరగతులు నిర్వహించనున్నట్టు డైట్ ప్రిన్సిపాల్ జ్యోతీ కుమారి తెలిపారు. ఇందులో సుమారు ఏభై మంది ఉపాధ్యాయులకు నేషనల్ యాక్షన్ ప్లాన్ ఫర్ డ్రగ్ డిమాండ్ రెక్షన్ పై శిక్షణ ఇవ్వ నున్నారని ఆమె తెలిపారు.

## "మహా వైకుంఠనారాయణ యాగం" నిర్వహణకు
# విశాఖ డైరీ రూ.1.50 లక్షల విలువగల ఆవు నెయ్యి బహుకరణ



అన్నవరం : తూ.గో.జిల్లా ప్రముఖ పుణ్యక్షేత్రము అన్నవరం శ్రీ వీరవేంకట సత్యనారాయణ స్వామివారి దేవస్థానం వారి ఆద్వర్యంలో శ్రీ స్వామివారి దేవస్థానం నందు వచ్చే నెల ది.11.03.2020 నుండి ది.19.03.2020 వరకు జరగనున్న "శ్రీ స్వామివారి మహావైకుంఠనారాయణ యాగం" నిర్వహణ నిమిత్తం మంగళవారం సుమారు రూ.1,50,000/- లు ఆవు నెయ్యిని విశాఖ డైరీ విశాఖ పట్నం వారు ఇచ్చినట్లు దేవస్థానం అధికారులు తెలిపారు.


దొండపర్తి పరదేశి ఆలయం వద్ద 15, 31 వార్డులలో ప్రజాదర్బార్ మంగళవారం కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో 15వవార్డు, 31వవార్డు సమస్యలను ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళతానని 15వవార్డు అధ్యక్షుడు అల్లూరి సత్యనారాయణరెడ్డి, 31వవార్డు అధ్యక్షుడు నాగేంద్ర అన్నారు. ఈ కార్యక్రమంలో లక్ష్మి శివప్రసాద్, కోటేశ్వరరావు, శంకరరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలు



కొయ్యూరు : మండలంలో నిరుద్యోగ యువతీ యువకులకు చింతపల్లిలో , కానిస్టేబుల్ మరియు ఎస్సై కు, శిక్షణా తరగతులుకై మండలంలో 30 మంది యువతీ యువకులు పంపినట్లు, కొయ్యూరు సిఐ వెంకటరమణ, మంప ఎస్ఐ సన్ని బాబు తెలిపారు. వీరందరికీ చింతపల్లిలో భోజనం మరియు వసతి సౌకర్యం కల్పించినట్లు తెలిపారు. అలాగే మారుమూల పంచాయతీ బుధ రాళ్ళ గ్రామంలో గ్రామస్తులతో సీఐ సమావేశం నిర్వహించారు. గ్రామస్తులతో మాట్లాడుతూ అక్కడ జరుగుతున్న బుధ రాళ్ళ నుండి పెదవలస జరుగుతున్న బీటీ రోడ్డు పనులను అడిగి తెలుసుకున్నారు. సంఘ విద్రోహక చర్యలకు దూరంగా ఉండాలని గ్రామస్తులు తెలిపారు. ఈ కార్యక్రమంలో మంపా పోలీసులు పాల్గొన్నారు

## తలుపులమ్మ తల్లిని దర్శించుకున్న ఎమ్మెల్యే గణేష్

గొలుగొండ : పుత్తడిగైరంపేట మంగళవారం జరిగిన తలుపులమ్మ తల్లి పండుగ సందర్భంగా నర్సీపట్నం ఎమ్మెల్యే పెట్ల ఉమా శంకర్‌గణేష్ అమ్మవారిని దర్శించుకున్నారు. మొక్కులు తీర్చుకొని ప్రజలంతా సుఖసంతోషాలతో ఉండాలని కోరారు. అనంతరం గ్రామంలోని సచివాలయాన్ని పరిశీలించారు.

**IN THE HON'BLE COURT OF THE VII ADDL. DISTRICT JUDGE AT : VISAKHAPATNAM**
**I.A.524/2017 in C.M.A.26/2016**

Between:
Bantupalli Narayana and others ...Petitioners
And
Smt. Pathivada Parvathi and others ...Respondents

**NOTICE**

To,
**R-1 : Pathiwada Parvathi,** W/o. Satyanarayana, aged 42 years, Hindu, Cultivation, Rellivalasa Village, Pusapati Rega Mandal, Vizianagaram District.
**R-3 : Kurimineni Jayamma,** W/o. Chinnamnaidu, aged 53 years, Hindu, Cultivation, Thangudubilli Village, Nellimarla Mandal, Vizianagaram Dist.,

Please take notice that the above petition was filed by the petitioners against you. The above Hon'ble Court ordered notice for your appearance on **04-03-2020 at 10:30 A.M** before the said Court and if you failed to appear, the matter will be heard and decided in your absence.

**CH. VENKATESWARA RAO, CH.V.S.N. MURTHY & CH. SAI JAISHANKAR**
Advocates
Bheemunipatnam, Visakhapatnam Dist
Cell: 9849331663, 9885182515 & 9866271545.

**IN THE HON'BLE COURT OF THE XII ADDL. DISTRICT AND SESSIONS JUDGE AT : VISAKHAPATNAM**
**I.A.57/2019 in O.S.525/2014**

Between :
Sri Lakku Krishna Reddy ...Petitioner / 3rd Defendant
And
1.Smt. Yerusu Venkata Ratnam (Died) & 3 others ...Respondents / Plaintiffs
2.Smt. Reddipalli Chittemma & 4 others ...Respondents / Defendants

**NOTICE**

To,
**7th Respondent / 4th Defendant :**
**Sri Asam Rama Rao,** S/o. Late Satyanarayana,
Hindu, aged about 47 years,
Residing at D.No.54-4-6/6, Akkayyapalem,
Visakhapatnam.

Please take notice and appear either in person or through an Advocate before Hon'ble Court of the XII ADDL. DISTRICT AND SESSIONS JUDGE at VISAKHAPATNAM in I.A.57/2019 in O.S.525/2014 on **28-02-2020 at 10:30 A.M** and file your objections if any failing which the Hon'ble Court will pass an ex-parte orders against you.

(By Order of the Hon'ble Court)

**D.V.V.R. PRATAP & R. SARADA**
Advocates
Visakhapatnam

**IN THE HON'BLE COURT OF THE XII ADDL. DISTRICT AND SESSIONS JUDGE AT : VISAKHAPATNAM**
**I.A.58/2019 in O.S.525/2014**

Between :
Sri Lakku Krishna Reddy ...Petitioner / 3rd Defendant
And
1.Smt. Yerusu Venkata Ratnam (Died) & 3 others ...Respondents / Plaintiffs
2.Smt. Reddipalli Chittemma & 4 others ...Respondents / Defendants

**NOTICE**

To,
**7th Respondent / 4th Defendant :**
**Sri Asam Rama Rao,** S/o. Late Satyanarayana,
Hindu, aged about 47 years,
Residing at D.No.54-4-6/6, Akkayyapalem,
Visakhapatnam.

Please take notice and appear either in person or through an Advocate before Hon'ble Court of the XII ADDL. DISTRICT AND SESSIONS JUDGE at VISAKHAPATNAM in I.A.58/2019 in O.S.525/2014 on **28-02-2020 at 10:30 A.M** and file your objections if any failing which the Hon'ble Court will pass an ex-parte orders against you.

(By Order of the Hon'ble Court)

**D.V.V.R. PRATAP & R. SARADA**
Advocates
Visakhapatnam

**IN THE HON'BLE COURT OF THE XII ADDL. DISTRICT AND SESSIONS JUDGE AT : VISAKHAPATNAM**
**I.A.59/2019 in O.S.526/2014**

Between :
Sri Lakku Krishna Reddy ...Petitioner / 3rd Defendant
And
1.Smt. Zeeru Appalanarsamma ...Respondent / Plaintiff
2.Smt. Reddipalli Chittemma & 4 others ... Respondents / Defendants

**NOTICE**

To,
**4th Respondent / 4th Defendant :**
**Sri Asam Rama Rao,** S/o. Late Satyanarayana,
Hindu, aged about 47 years,
Residing at D.No.54-4-6/6, Akkayyapalem,
Visakhapatnam.

Please take notice and appear either in person or through an Advocate before Hon'ble Court of the XII ADDL. DISTRICT AND SESSIONS JUDGE at VISAKHAPATNAM in I.A.59/2019 in O.S.526/2014 on **28-02-2020 at 10:30 A.M** and file your objections if any failing which the Hon'ble Court will pass an ex-parte orders against you.

(By Order of the Hon'ble Court)

**D.V.V.R. PRATAP & R. SARADA**
Advocates
Visakhapatnam

**IN THE HON'BLE COURT OF THE XII ADDL. DISTRICT AND SESSIONS JUDGE AT : VISAKHAPATNAM**
**I.A.60/2019 in O.S.526/2014**

Between :
Sri Lakku Krishna Reddy ...Petitioner / 3rd Defendant
And
1.Smt. Zeeru Appalanarsamma ...Respondent / Plaintiff
2.Smt. Reddipalli Chittemma & 4 others ... Respondents / Defendants

**NOTICE**

To,
**4th Respondent / 4th Defendant :**
**Sri Asam Rama Rao,** S/o. Late Satyanarayana,
Hindu, aged about 47 years,
Residing at D.No.54-4-6/6, Akkayyapalem,
Visakhapatnam.

Please take notice and appear either in person or through an Advocate before Hon'ble Court of the XII ADDL. DISTRICT AND SESSIONS JUDGE at VISAKHAPATNAM in I.A.60/2019 in O.S.526/2014 on **28-02-2020 at 10:30 A.M** and file your objections if any failing which the Hon'ble Court will pass an ex-parte orders against you.

(By Order of the Hon'ble Court)

**D.V.V.R. PRATAP & R. SARADA**
Advocates
Visakhapatnam

# సమస్యల పరిష్కారం కోసం ఆర్టీసి కార్మికులు నిరాహారదీక్ష

నర్సీపట్నం : ఏపిఎస్ ఆర్టీసి ఎంప్లాయిస్ యూనియన్ ఆధ్వర్యంలో మంగళవారం నర్సీపట్నం ఆర్టీసి కాంప్లెక్స్ ఎదురుగా ఆర్టీసి కార్మికులు నిరాహారదీక్షలు నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర కమిటీ కార్యదర్శి వై.రాము మాట్లాడుతూ విలీనం పేరుతో తొలగించిన ఎస్ఆర్బి, ఎస్బిటి ట్రస్టులను పునరుద్ధరించాలన్నారు. విలీనం పేరుతో ఆర్టీసి ఉద్యోగులకు ఉన్న సౌకర్యాలను తొలగిస్తున్న విధానాలు మానుకొని ప్రస్తుతం ఉన్న అన్ని సౌకర్యాలు యధావిధిగా కొనసాగించాలన్నారు. ఆర్టీసి ఉద్యోగులందరికి ఓల్డ్ పెన్షన్ స్కీమ్ వర్తించేలా ప్రభుత్వాలు చర్యలు తీసుకోవాలన్నారు. పెండింగ్‌లో ఉన్న మూడు సంవత్సరాలు లీవ్ ఎన్ క్యాస్మెంట్ చెల్లించాలన్నారు. ఆర్టీసి ఉద్యోగుల డబ్బులతో ఏర్పాటు చేసుకున్న సిసిఎస్ నుండి యాజమాన్యం వాడుకున్న రూ.350 కోట్లు వెంటనే వడ్డీతో చెల్లించి ఉద్యోగులకు రుణాలు మంజూరు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో కార్మికులు విడి.కొండ, ఐఎస్.బాబు, ఎల్ఎస్.బాబు, జిఎస్.నాయుడు, సిహెచ్.దేముడు, జిసి.నాయుడు, సిహెచ్‌జి.రాజు, బిఆర్.బాబు, జిఎస్.నారాయణ, ఆర్ఎస్.వాసు పాల్గొన్నారు.



నిరాహారదీక్ష చేస్తున్న ఆర్టీసి కార్మికులు

# వ్యవసాయ, బంగారు రుణాలపై అవగాహనకు కళాజాత



నర్సీపట్నం : రైతులందరు వ్యవసాయ, బంగారు రుణాలకు సంబంధించి పూర్తి అవగాహన కలిగి ఉండేలా ఆంధ్రప్రదేశ్ గ్రామీణ వికాస్ బ్యాంక్ పాములవాక బ్రాంచ్ మేనేజర్ పి.మహేశ్వరరావు ప్రత్యేకంగా కళాజాత నిర్వహించారు.

రాత్రి వేళల్లో పల్లెటూర్లలో కోవెల వద్ద ఈ కళాజాత నిర్వహించడం ద్వారా మరింత అవగాహన, మరింత వేగవంతంగా, మరింత సులభతరంగా రుణాలు పొందేందుకు ప్రతీ ఒక్కరికి అవగాహన కల్పించేందుకు ఈ కార్యక్రమం చేపట్టినట్లు తెలిపారు. ఆయనతో పాటు పాములవాక ఏపిజివిబి బ్యాంక్ సిబ్బంది పాల్గొన్నారు.

# రాష్ట్రంలో బాలలు, మహిళలకు మార్గదర్శం 'దిశ'చట్టం

## రాష్ట్ర అసెంబ్లీ స్పీకర్ తమ్మినేని సీతారాం



విశాఖపట్నం : రాష్ట్ర ప్రభుత్వం అమలు చేయనున్న 'దిశ' చట్టం రాష్ట్రంలోని బాలలు, మహిళల కట్టుదిట్టమైన సంక్షేమం, భద్రతకు మార్గదర్శకం కాబోతుందని రాష్ట్ర శాసనసభాపతి తమ్మినేని సీతారాం అన్నారు. విశాఖ విమానాశ్రయానికి చేరుకున్న తమ్మినేని సీతారాంకు చైల్డ్‌రైట్స్ ప్రొటెక్షన్ ఫోరం రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ గొండు సీతారాం నేతృత్వంలో విజయనగరం ఫోరం అధ్యక్షుడు ఎస్.అచ్చిరెడ్డి తదితర ఫోరం సభ్యులు ఘనస్వాగతం పలికారు. పుష్పగుచ్ఛాలను అందించి ఆయనను శాలువతో సత్కరించారు.

అనంతరం ఫోరం సభ్యులు రూపొందిన 'దిశ' యాప్ భరోసా పేరుతో మల్టీకలర్ వాల్ పోస్టర్‌ను స్పీకర్ తమ్మినేని సీతారాం, వాణి దంపతులు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా తమ్మినేని సీతారాం మాట్లాడుతూ విజయనగరం చైల్డ్‌రైట్స్ ప్రొటెక్షన్ ఫోరం వినూత్నంగా బాలల సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకుని దిశ యాప్‌పై రాష్ట్ర ప్రజలను, ప్రత్యేకంగా మహిళలు, బాలలను జాగృతపరిచేందుకు రాష్ట్ర ప్రభుత్వానికి చేదోడు, వాదోడుగా ముమ్మర ప్రచారానికి ఎంతగానో ఉపయుక్తంగా వుంటుందని, రాష్ట్రంలో మొట్టమొదటి ప్రచార కార్యక్రమం విజయనగరం ఫోరం నుండి ప్రారంభం కాబోతుండడం అభినందనీయమన్నారు. స్త్రీ, శిశు సంక్షేమశాఖ, పోలీస్‌శాఖ, విద్యాశాఖ, ఇతర ప్రభుత్వ శాఖల సమన్వయంతో దిశ చట్టంపైన, ఈ యాప్ పైన ప్రచారం చేసినట్లయితే మంచి ఫలితాలు సాధించగలమని అన్నారు. ఈ కార్యక్రమంలో ఫోరం ఉపాధ్యక్షుడు సింహాద్రిస్వామి, పట్టణ కార్యదర్శి సోములు, సభ్యుడు రాంబాబు, ప్రవీణ్, వినోద్ తదితరులు పాల్గొన్నారు.

# ఘంటసాల గీతాలు చిరస్మరణీయం


ఘంటసాల చిత్రపటంతో నగర సంకీర్తన గానం చేస్తున్న జి.ఎస్.ఎన్.రాజు, అక్కరమాని తదితరులు

విశాఖపట్నం : అన్ని తరాల వారి హృదయాలలో ఘంటసాల పాటలు చిరస్మరణీయంగా నిలిచివుంటాయని సెంచూరియన్ విశ్వవిద్యా లయ ఉప కులపతి ఆచార్య జి.ఎస్.ఎన్.రాజు అన్నారు. ఘంటసాల స్పోర్ట్స్ అండ్ కల్చరల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో అమర గాయకుడు ఘంటసాల 46వ వర్ధంతి మంగళవారం ఉదయం ఆర్కేబీచ్ రోడ్డులో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జి.ఎస్.ఎన్.రాజు మాట్లాడుతూ ఘంటసాల గానం చేసిన సినిమా పాటలే కాకుండా భగవద్గీత, పుష్పవిలాపం, కుంతివిలాపం, దేశభక్తిగీతాలు సజీవంగా నిలిచివుంటాయన్నారు. వైకాపా తూర్పు సమన్వయకర్త అక్కరమాని విజయనిర్మల మాట్లాడుతూ ఘంటసాల పాడిన జోలపాటలా హాయిగా, సందర్భ సూచకంగా ఉంటాయని అందుకే ఘంటసాల భౌతికంగా 46 ఏళ్ల క్రితం దూరమైనా ఆయన పాడిన పాటలు ఇప్పటికీ మరువలేక పోతున్నామని పేర్కొన్నారు. వికసం గౌరవాధ్యక్షులు కొణతాల రాజు మాట్లాడుతూ గాయ కుడిగా, సంగీత దర్శకుడిగా గాకుండా, క్విట్ ఇండియా ఉద్య మంలో జైలు జీవితం అనుభవించిన దేశ భక్తులు ఘంటసాల అని కొని యాడారు.

కార్యక్రమంలో వ్యవ స్థాపక కార్యదర్శి చెన్నా తిరుమలరావు, ఎస్పీ బాలు సంగీత సేవా ట్రస్ట్, అధ్యక్షురాలు ఎం.రమణి, సినీ నిర్మాత పీలా నీలతిలక్, వివిధ కళాసంఘాల ప్రతినిధులు బొమ్మిడి సత్యన్నారాయణ, మల్లిపూడి నాగేశ్వరరావు, చక్కా రమాదేవి, చిత్రకారులు గంటా నాగేశ్వరరావు, ఎసీటీఓ నాగేశ్వరరావు, కె.ఎస్.ప్రకాశరావు, పి.శ్యామసుందర్, అల్లిపిల్లి నర్సింగరావు తదితరులు పాల్గొన్నారు. తొలుత ఘంటసాల విగ్రహానికి పలువురు పూలమాలలు వేసి శ్రీ ఘంటసాలాయ నమ: ఓం వెంకటేశ్వరాయ నమ: అంటూ నగర సంకీర్తన గానంతో ఘంటసాల చిత్రపటాన్ని ఊరేగించారు.

# 200మందికి ఉచిత వైద్య శిబిరం



భీమునిపట్నం : కలిగొట్ల శ్రీదేవి జయంతి సందర్భంగా మంగళవారం కలిగొట్ల స్నిగ్ధ శ్రీదేవి ఫౌండేషన్ ఆద్వర్యం లో ఉచితంగా వైద్య శిబిరం ను నిర్వహించారు. ఫౌండేషన్ చైర్మన్ కలిగొట్ల శ్రీరామచంద్రమూర్తి ఆధ్వర్యంలో మంగళవారం ఉదయం 9 నుంచి సాయంత్రం 4 వరకు జరిగింది. ఈ వైద్య శిబి రంలో మోకాళ్ళ నొప్పులకు, కీళ్ళ నొప్పి, వెన్ను నొప్పి, మెడనొప్పి, తలనొప్పి, సయాటికా, కాళ్ళ పిక్కలనొప్పి,తీవ్ర మైన అవయవ నొప్పులకు కర్ణాటక రాష్ట్రం, మైసూరు నుండి ప్రముఖ వైద్యులు నిర్మల్ కొఠారి ఆధ్వర్యంలో వైద్య బ ృందం మోడరన్ గూసా ధెరఫీ, ప్రక ృతి చర్మ మసాజ్ ద్వారా మందులు, సర్జరీ లేకుండా వైద్యం చేసారు .ఇందులో సుమారు 200మంది రోగులు పరీక్షలు చేయించుకున్నారు. ఈ సందర్భంగా ఫౌండేషన్ చైర్మన్ శ్రీరామ్ మాట్లాడుతూ ఇలాంటి థెరఫీ ద్వారా రోగులకు శాశ్వత ఉపశమనం కలిగించడం మరియు శస్త్ర చికిత్సలు మందులు లేకుండా నయం చేయడం ఈ థెరఫీ ప్రధాన ఉద్దేశ్యం మని దీనిని ప్రజలందరూ సద్విని యోగం చేసుకోవాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమం లో తెలుగు రాష్ట్రాల శ్రీ సత్యసాయి సేవాసమితి ఆర్గ నైజింగ్ సెకరెట్రీ ఎస్ జి చలం, ట్రస్ట్ సభ్యులు కె ఎస్ ఎన్ మూర్తి, కె. వి. భానోజీరావు, కె.శ్రీనివాస్, చంద్ర శేఖర్, శంకర్, కోరాడ. అప్పలస్వామి నాయుడు, తదితరులు పాల్గొన్నారు.

# నర్సీపట్నం ప్రైవేటు ఆసుపత్రిలో మహిళ మృతి

## డాక్టర్ల నిర్లక్ష్యం కారణమంటూ బంధువులు ఆందోళన


మృతి చెందిన చినతల్లి

నర్సీపట్నం : నర్సీపట్నం తిరుమల నర్సింగ్ హోమ్‌లో మహిళ మృతి చెందటంతో బందువులు ఆసుపత్రి వద్ద ఆందోళన చేపట్టారు. మృతురాలి కుమారుడు అప్పారావు తెలిపిన వివరాల ప్రకారం చింతపల్లి గ్రామానికి చెందిన గోసరెడ్డి చినతల్లి ఈ నెల 3న అనారోగ్యం కారణంగా నర్సీ పట్నం తిరుమల నర్సింగ్ హోమ్‌కు తీసుకురాగా డాక్టర్ దొర పరీక్ష చేసి గర్భసంచి ఆపరేషన్ చేయాలని సూచించారు. దీంతో 5వ తేదీన ఆపరేషన్ చేయడం జరిగింది. అప్పటి నుంచి ఆసుపత్రిలో చికిత్స పొందుతుంది. మంగళవారం ఉదయం అకస్మాత్తుగా ఆమె మృతి చెందిందన్నారు. ఆపరేషన్ చేసిన డాక్టర్ దొర గత మూడు రోజులుగా అందుబాటులో లేక ఆయన సతీ మణి డాక్టర్ శ్రీదేవి పర్యవేక్షణ లోపం కారణంగా తల్లి మృతి చెందిందని, డాక్టర్ శ్రీదేవిపై తక్షణమే చర్యలు తీసుకొని ఆసుపత్రికి సీజ్ చేయాలని బంధువులు ఆందోళనకు దిగారు.

# నర్సీపట్నం టౌన్ ఎస్సై రమేష్‌కు సత్కారం


ఎస్సై రమేష్‌ను అభినందిస్తున్న దృశ్యం

నర్సీపట్నం : ఎస్.రాయవరం మండలం రేవుపోలవరం సముద్రం వద్ద మాఘపౌర్ణమి సందర్భంగా ఈ నెల 9న భక్తులు సముద్ర స్నానాలు వద్ద ఏఎస్పీ రిషాంత్‌రెడ్డి ఆదేశాల మేరకు బందోబస్తును సక్రమంగా నిర్వ హించినందుకు నర్సీపట్నం టౌన్ ఎస్సై రమేష్‌కు మంగళవారం ఏఎస్పీ మెమెంటో ఇచ్చి సత్కరించారు.

ఈ కార్యక్రమంలో నర్సీపట్నం టౌన్ సిఐ బిసిహెచ్.స్వామినాయుడు ఉన్నారు.

# వైయస్సార్ పొలంబడి పరిశీలన



గొలుగొండ : గొలుగొండ మండలం గుండుపాల, కొత్తూరు గ్రామాల్లో అమలు చేస్తున్న వైయస్సార్ పొలంబడి కార్యక్రమన్ని డిప్యూటి డైరెక్టర్ ఆఫ్ అగ్రికల్చర్(ఎస్సీ) ఎంపి.ఆదర్శకుమార్, సహాయ వ్యవసాయ సంచాలకులు వి.మోహనరావులు పరిశీలించారు. అనంతరం రైతు భరోసా కేంద్రాలను సందర్శించారు. మండలంలో గల వైయస్సార్ పొలంబడి కార్యక్రమం, వ్యవసాయశాఖ ద్వారా అమలౌతున్న పద్ధతులను గురించి అడిగి తెలుసుకున్నారు. రైతు భరోసా కేంద్రాల ఆవశ్యకతను రైతులకు వివరించి వాటి యొక్క విధి విధానాలు తెలియజేశారు. అలాగే పొలంబడి కార్యక్రమం ద్వారా రైతులు తగిన శిక్షణ పొంది నాణ్యమైన పంట ఉత్పత్తిని అందించాలని, రైతు పెట్టుబడి ఖర్చు తగ్గించుకొని అధిక దిగుబడులు సాధించి సాగు చేస్తున్న పంటలపై పూర్తి స్థాయి అవగాహన పెంచుకోవాలని రైతులకు సూచించారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయాధికారి టి.మధుసూధనరావు, ప్రతినిధులు సుర్ల గిరిబాబు, వ్యవసాయశాఖ సిబ్బంది, ఎఇఒ విఎస్.సురేష్‌కృష్ణ,హార్టికల్చర్ అసిస్టెంట్ కుమారి, రైతులు పాల్గొన్నారు.

# ఉపాధ్యాయుల శిక్షణా సెంటర్‌ను సందర్శించిన జిల్లా ఉపవిద్యాశాఖ అధికారి




భీమునిపట్నం: ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన కాంప్రమగన్సివ్ లెర్నింగ్ ఎన్ హేన్స్‌మెంట్ ప్రోగ్రామ్ లో భాగంగా ఉపాధ్యాయులకు శిక్షణా కార్యక్రమం నిర్వహించారు.. స్థానిక గవర్నమెంట్ హైస్కూల్ లో ప్రాధమిక, ప్రాధమికోన్నత పాఠశాలలో ఉపాధ్యాయులకు ఆంగ్ల బాషలో 5 రోజుల పాటు శిక్షణా తరగతులు మంగళవారం మొదలు అయ్యాయి. ఈ తరగతులు ఎలా జరుగుతున్నాయో చూడడానికి జిల్లా ఉప విద్యాశాఖ అదికారి డాక్టర్ ఎన్. ప్రేమ్ కుమార్ వచ్చి ఉపాద్యాయు లకు కొన్ని సూచనలు సలహాలు తెలియజేసారు. ఉపాద్యాయుల నుండి ప్రతి స్పందనలు తీసుకున్నారు. అనంతరం ప్రభుత్వ ఉన్నత పాటశాల ఉపాధ్యా యలతో మాట్లాడి పదవతరగతి విద్యార్థు లకు బాగా తర్ఫిద్ ఇవ్వాలని చెప్పారు. ఈ కార్యక్రమంలో హెచ్ఎంసిహెచ్ చిన సూర్య నారాయణ, డి ఆర్‌పిలు గరికన. పరదేశి, ఆర్ అప్పారావు, వి.సంతోష్ కుమార్, వి.సత్యం, మానాపురం. రమాదేవి, సి ఆర్ పి లు త్రినాద్, అనంత్ లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# మద్దిపేట గ్రామంలో దీవిస్ యాజమాన్యం పదహారు లక్షలతో అభివృద్ధి పనులు




భీమునిపట్నం : విలేజ్ డెవలప్మెంట్ కార్యక్రమం లో భాగంగా గుడివాడ పంచాయతీ మద్దిపేట గ్రామంలో పదహారు లక్షలతో వివిద అబివ ృద్ధి పనులను దీవిస్ యాజమాన్యం జి.ఎమ్. వై.ఎస్. కోటేశ్వరరావు మంగళవారం ప్రారంభించారు. ఇందులో గ్రామస్తులకు వంటశాల, మినీ వాటర్ ప్లాంట్ , తోగాలమ్మ గుడి ఆదునీకరణ పనులను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ చంద్ర శేఖర్ రెడ్డి,దీవిస్ అసిస్టెంట్ మేనేజర్ పి శ్రీనివాసరావు,సి ఎస్ ఆర్ ఇ.శ్రీ నాగరాజు, కె నరసింహారావు, టి వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

# గాజువాక డంపింగ్ యార్డు తరలింపునకు కృషి చేస్తాం

## - జివిఎంసి కమిషనర్ డా.జి.సృజన



విశాఖపట్నం : గాజువాక డంపింగ్ యార్డు తరలింపునకు తనవంతు ప్రయత్నం చేస్తానని జివిఎంసి కమిషనర్ డా.జి.సృజన 52వ వార్డు ప్రజలకు తెలిపారు. 52వ వార్డు ప్రజలు చేసిన విజ్ఞప్తి మేరకు వెంటనే స్పందించి ఈ రోజు డంపింగ్ యార్డును సందర్శించారు. అక్కడ ప్రజలు డంపింగ్ యార్డు వలన దుర్వాసన భరించలేక పోతున్నామని, అనారోగ్య పరిస్థితులు ఎదుర్కొంటున్నామని, కావున డంపింగ్ యార్డుని తరలించాలని, వారి నివాసాల దగ్గరగుండా వెళ్తున్న పెద్ద కాలువకు గోడ నిర్మించాలని, పందుల బెడదను తీర్చాలని, గృహముల మధ్య మురుగు నీరు పారుదల సౌకర్యాలు ఏర్పాటు చేయాలని కమిషనర్ గారికి విన్నవించు కున్నారు. కమిషనర్ గారు స్పందిస్తూ, జిల్లా కలెక్టరు, గాజువాక శాసనసభ్యులు ఇతర శాఖల ఉన్నతాధికారులతో చర్చించి వారు సహకారంతో రెండు లేదా మూడు ప్రాంతాలలో స్థలాలు గుర్తించి, డంపింగ్ యార్డు తరలింపునకు తనవంతు ప్రయత్నం చేస్తానని, ఇదివరకే 20.00 లక్షలు రూపాయలలో మంజూరు చేసిన మురుగునీరు కాలువలు నిర్మాణ పనులు కాంట్రాక్టురు ద్వారా ప్రారంభించడానికి తగు చర్యలు తీసుకుంటామని చెప్పారు. పెద్ద కాలువ వద్ద శిధిలమైన గోడలు తిరిగి పున: నిర్మాణం చేయుటకు గాను, ఇంకనూ కమ్యూనిటీకి అవసరమైన పనులను అంచనా వేసి, కమిషనర్ వారికి సమర్పించాలని గాజువాక జోనల్ కమిషనర్ వారిని, ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు. పందుల బెడదను నివారించుటకు గాను పోలీసుల వారి సహకారంతో తగు చర్యలు చేపట్టాలని 52వ వార్డు ఏరియాలో దోమల బెడద నిర్మూలనకు వెంటనే ఫాగింగ్ చేపట్టాలని, చీఫ్ మెడికల్ ఆఫీసరు వారిని అసిస్టెంటు మెడికల్ ఆఫీసరు వారిని ఆదేశించారు. ప్రజలు సమస్యలకు స్పందించాలని లేకపోతే తగుచర్యలు తీసుకుంటామని 52వ వార్డు శానిటరీ ఇన్‌స్పెక్టరు వారిని హెచ్చరించారు. ఈ క్షేత్ర పర్యటనలో చీఫ్ మెడికల్ ఆఫీసరు కెఎస్ఎన్ఎల్‌జి శాస్త్రి, గాజువాక జోనల్ కమిషనర్ శ్రీధర్, ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు (మెకానికల్) చిరంజీవి, గాజువాక అసిస్టెంటు మెడికల్ ఆఫీసరు, అసిస్టెంటు సిటీప్లానరు, శానిటరీ ఇన్‌స్పెక్టరు, ఇంజనీరింగు అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## మహా వైకుంఠనారాయణ యాగం నిర్వహణకు విశాఖ డైరీ రూ.1.50 లక్షల విలువగల ఆవు నెయ్యి బహుకరణ



అన్నవరం: తూ.గో.జిల్లా ప్రముఖ పుణ్యక్షేత్రము అన్నవరం శ్రీ వీరవేంకట సత్యనారాయణ స్వామివారి దేవస్థానం వారి ఆధ్వర్యంలో శ్రీ స్వామివారి దేవస్థానం నందు వచ్చే నెల ది.11.03.2020 నుండి ది.19.03.2020 వరకు జరగనున్న శ్రీ స్వామివారి మహావైకుంఠనారాయణ యాగం నిర్వహణ నిమిత్తం మంగళవారం సుమారు రూ.1,50,000/- లు ఆవు నెయ్యిని విశాఖ డైరీ విశాఖపట్నం వారు ఇచ్చినట్లు దేవస్థానం అధికారులు తెలిపారు.



**ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అడిషనల్ డైరెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్ గా ఇటీవల పదోన్నతి పొందిన విశాఖపట్నం పోలీస్ కమీషనర్ రాజీవ్ కుమార్ మీనాని మర్యాదపూర్వకంగా కలుసుకుని శాలువాతో సత్కరించి పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపిన వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి మరియు గ్రేటర్ విశాఖపట్నం యువజన అధ్యక్షులు కొండా రాజీవ్ గాంధీ**

## అర్హులందరికీ పింఛన్లను పంపిణీ చేయాలి



సింధియా/ములగాడ: నవశకం పేరుతో పింఛన్లను తొలగించడం అన్యాయమని, అర్హులందరికీ పింఛన్లను మంజూరు అయ్యేలా చర్యలు చేపట్టాలని పశ్చిమ నియోజకవర్గం తెదేపా ఎమ్మెల్యే పి.గణబాబు ప్రభుత్వాన్ని డిమాండ్ చేసారు. మంగళవారం జీవీయంసీ 47వ వార్డు లో మాజీ సైనికుల కాలనీ, నెహ్రూ నగర్‌లోని సచివాలయాలను ఆయన పరిశీలించి, నిర్వహిస్తున్న పనులపై ఆరా తీసారు. ఈ సంధర్భంగా ఎమ్మెల్యే గణబాబు మాట్లాడుతూ చాలా మందికి పింఛన్లను తొలగించినట్లు తమ దృష్టికి వచ్చిందని ఇది అన్యాయమని అన్నారు. సచివాలయాల నిర్వాహకులు పారదర్శకంగా వ్యవహరించాలని, త్వరిత గతిన సేవలు అందించాలని సూచించారు. తెదేపా ప్రభుత్వ హాయంలో అనేక సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టి బడుగు బలహీన వర్గాలకు న్యాయం చేసామని, సమస్యలన సత్వరం పరిష్కరించేవారమని, అయితే ఇప్పటి వైకాపా ప్రభుత్వం నాయకులు జేబులు నింపుకోవడానికే పనిచేస్తున్నారని ఎద్దేవ చేసారు. పేదవారికోసం తెదేపా ఏర్పాటు చేసిన అన్నాకేంటీన్లు వైకాపా ప్రభుత్వం తొలగించి అన్యాయం చేసిందని మండిపడ్డారు. అర్హులందరికీ న్యాయం చేయాలని, లేని యెడల పోరాటాన్ని ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో తెదేపా నాయకులు వంశీకిషోర్‌యాదవ్, జోజిబాబు, రాము, సత్యన్నారాయణ, లావణ్య కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ట్రాఫిక్ నిబంధనలు పాటించండి.....ప్రమాదాలను నివారించండి




గాజువాక: ప్రతీ ఒక్కరూ ట్రాఫిక్ నిబంధనలను పాటించాలని, తద్వారా ప్రమాదాలను నివారించాలని స్టీల్‌ప్లాంట్ ట్రాఫిక్ ఎస్సై కొండ సూచించారు. మంగళవారం జాతీయ రహదారి కూర్మన్న పాలెం కూడలిలో వాహనదారులకు ట్రాఫిక్ నిబంధనలపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్సై కొండ మాట్లాడుతూ నిబంధనలను పాటించకపోవడం వలన ప్రమాదాలబారిన పడి ప్రాణాలను పోగొట్టుకుంటున్నారని అన్నారు. ద్విచక్రవాహన దారులు నడిపే వ్యక్తితో పాటు వెనుక కూర్చున్న వ్యక్తి కూడా హెల్మెట్‌ను తప్పకుండా ధరించాలని సూచించారు. అలాగే కార్‌లను నడిపేవారు తప్పనిసరిగా సీటు బెల్ట్‌ను ధరించాలని కోరారు. సరైన ధృవపత్రాలతో వాహనాలను నడపాలని, మద్యసేవించి వాహనాలను నడపరాదని, అలాగే అతివేగంతో వాహనాలను నడపరాదని హెచ్చరించారు. నిబంధనలు పాటించని వారిపై జరిమానాతోపాటు, జైల్ శిక్ష తప్పదని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ట్రాఫిక్ సిబ్బందితో పాటు వాహనదారులు, ఆటో డ్రైవర్స్ తదితరులు పాల్గొన్నారు.

## ఎన్.ఆర్.సి బిల్లులకు వ్యతిరేకంగా గ్రామీణ స్థాయిలో ఉద్యమాలు



అన్నవరం: తూ.గో.జిల్లా ప్రత్తిపాడు నియోజకవర్గ స్థాయిలో సిఏఏ,ఎన్.ఆర్.సి,ఎన్.పి.ఆర్ లను భారతదేశంలో భారతీయ ప్రజలు దేశ వ్యాప్తంగా ఈ బిల్లులను వ్యతిరేకిస్తున్న నేపథ్యంలో మంగళవారం ఈ ఉద్యమాన్ని గ్రామీణ స్థాయిలో కూడా ఉధృతం చేసే విదంగా నియోజకవర్గ స్థాయి జాయింట్ యాక్షన్ కార్యాచరణ కార్యవర్గాన్ని భారత రాజ్యాంగ సమితి పేరుతో కార్యవర్గాన్ని అన్నవరంలో సమావేశపరచింది.ఈ సందర్భంగా ఈ కమిటీ కన్వీనర్ అబ్దుల్ సత్తార్,కో-కన్వీనర్ సరమర్ల.మధుబాబు అధ్యక్షతలో జరిగిన సమావేశంలో ఈ బిల్లులు పై భారత రాజ్యాంగం మీద దాడి జరుగుతుందని ఈ బిల్లులను అమలు జరగకుండా పోరాటం చేయాల్సిన అవసరం భారతదేశంలో ఉన్న ప్రతీ పౌరుడు యొక్క ప్రాథమిక బాధ్యతని వారు తెలియజేసారు.ఈ కార్యక్రమంలో రాజ్యాంగ పరిరక్షణ సమితికి అనుబంధ సంస్థలుగా స్టూడెంట్ ఫెడరేషన్ అఫ్ ఇండియా మరియు సిఐటీయు నాయకులు పాల్గొన్నారు.అదేవిధంగా హ్యూమన్ రైట్స్ ప్రతినిధులు పిల్లి.బలరాముడు, ఇండిగుబిల్లి. నూకరాజు, న్యాయవాదులు ఆకాశపు. మల్లేశ్వరరావు,పలివెల. నాగేంద్రరాజు,జె. సత్య నారాయణ తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పథకాలను అర్హులందరూ సద్వినియోగం చేసుకోవాలి



గాజువాక: రాష్ట్ర ప్రభుత్వం బడుగు బలహీనవర్గాల కోసం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను అర్హులందరూ సద్వినియోగం చేసుకోవాలని గాజువాక వైకాపా ఎమ్మెల్యే తిప్పలనాగిరెడ్డి కోరారు. మంగళవారం జీవీయంసీ 61వ వార్డులో జరిగిన కార్యక్రమంలో వార్డుకు చెందిన పి.చెల్లయ్యకు ఆపరేషన్ నిమిత్తం ముఖ్యమంత్రి సహాయ నిధి నుంచి 20వేల చెక్కును అందజేసారు. ఈ సంధర్బంగా నాగిరెడ్డి మాట్లాడుతూ బాధితుడు చెల్లయ్యకు మెరుగైన వైద్యనిమిత్తం సి.యం.రిలీఫ్ పండ్ నుంచి 20వేల రుపాయల చెక్కును అందజేయడం జరిగిందని అన్నారు. రాష్ట్రంలో సుపరిపాలనను వైకాపా ప్రభుత్వం అందిస్తుంటే ప్రతిపక్షాలు కుళ్ళుకుంటున్నాయని విమర్శించారు. రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్ రాష్ట్ర అభివృద్ధి, సంక్షేమంకోసం పాటుపడుతున్నాడని, రాష్ట్రం మరింత అభివృద్ధి చెందుతుందన్నారు. ఈ కార్యక్రమంలో వైకాపా నేతలు భూపతిరాజు సుజాత, పుర్రె సత్యన్నారాయణ, తర్ర హేమ, తుంపాల తాతారావు, జె.వి.ఆర్ రెడ్డి, కె.వి.రమణ, ఏ శ్రీనివాస్, చీకటి కమల్ తదితరులు పాల్గొన్నారు.

## అక్రమంగా రేషన్ బియ్యం తరలిస్తున్న వారిపై విజిలెన్స్ దాడులు



గాజువాక: సర్కిల్ 3లో పారిశ్రామిక ప్రాంతం శ్రీహరిపురం వద్ద ఆటోలో అక్రమంగా రేషన్ బియ్యం తరలిస్తున్న వారిపై విజిలేన్స్ అధికారులు మంగళవారం దాడులు చేసారు. అక్రమంగా తరలిస్తున్న సుమారు 1800కేజీల రేషన్ బియ్యపుతో పాటు ఆటోను, తరలిస్తున్న నలుగురు వ్యక్తులను అదుపులోనికి తీసుకున్నారు. అక్రమంగా రేషన్ బియ్యం తరలిస్తున్నట్లు సమాచారం తెలిసిందని దీంతో నిఘా పెట్టామని నిందుతులు పట్టుబడడంతో సరుకును స్వాధీనం చేసుకొని వారిపై కేసు నమోదు చేసినట్లు సంబంధిత అధికారులు తెలిపారు. ఈ దాడులలో విజిలెన్స్ అధికారులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఉద్యమం అణచివేస్తే ఊరుకోం : మాదిగ ఐక్యవేదిక

కాకినాడ : మాదిగల అభివృద్ధికి చేస్తున్న ఉద్యమం అణచివేతకు తమలోనే కొందరు ప్రయత్నాలు చేస్తున్నారని, అటువంటి కుట్రలు చూస్తూ ఊరుకోమని మాదిగ ఐక్యవేదిక తెలిపింది. వేదిక జిల్లా అధ్యక్షులు నేదూరి చినబాబు అధ్యక్షతన స్థానిక ఆర్‌అండ్‌బి అతిథిగృహంలో సమావేశం జరిగింది. ముందుగా మాదిగ కార్పొరేషన్ చైర్మన్ కొమ్మూరి కనకారావు కు ఈనెల 6న కాకినాడ లో జరిగిన సన్మాన సభ విజయవంతం అయినందుకు ప్రతిఒక్కరికి ధన్యవాదాలు తెలిపారు. ప్రభుత్వపరంగా మాదిగలకు రావాల్సిన ప్రయోజనాలు సాధించేందుకు ఐక్యవేదిక కృషి చేస్తుందన్నారు.కార్యక్రమంలో ఐక్యవేదిక రాష్ట్ర అధ్యక్షుడు నక్కా కిషోర్ బాబు తదితరులు ప్రసంగించారు. నాయకులు దేవానందం, దూలపల్లి కృష్ణ, నేకూరి అబ్బాయ్, వల్లూరి సత్యవతి,మందపల్లి ప్రకాష్,బడుగు శ్రీనివాస్, గెడ్డం భూలక్ష్మీ, లీలావతి, జీవన్ బాబు,తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా పరదేశిమాంబ తీర్థం

దేవరాపల్లి : మండలంలోని రైవాడ పంచాయతీ శివారు గ్రామం శంభునిపాలెం వెలసియున్న పరదేశిమాంబ అమ్మవారి తీర్థ మహోత్సవం మంగళవారం ఘనంగా జరిగింది. ఈ మహోత్సవం సందర్భంగా ఏర్పాటుచేసిన వాలీబాల్ టోర్నమెంట్ కు జిల్లా నలుమూలల నుంచి 12 జట్లు వచ్చాయి. ఈ క్రీడలను మాజీ ఎంపీపీ కిలపర్తి భాస్కర్ రావు ప్రారంభించారు. ఈ వాలీబాల్ టోర్నమెంట్ లో గెలుపొందిన వారికి మొదటి బహుమతి జామి క్రీడాకారులకు ఐదువేల రూపాయలు, గ్రామ పెద్దల ఆర్థిక సహాయంతో అందజేశారు. రెండవ బహుమతి ఉత్సవ కమిటీ ఆర్థిక సహాయంతో శంభువానిపాలెం క్రీడాకారులకు మూడువేల రూపాయలు అందజేశారు. రాత్రి 8 గంటలనుంచి డ్యాన్స్ బేబీ డాన్స్ పలు సాంస్కృతిక కార్యక్రమాలతో సంబరాలు ఘనంగా నిర్వహించారు.

## 33మంది గర్భిణీలకు వైద్య పరీక్షలు

దేవరాపల్లి : మండలంలోని వేచలం పి.హెచ్.సి లో మంగళవారం 33 మంది గర్భిణీలకు వైద్య పరీక్షలు నిర్వహించినట్లు వైద్య అధికారిణి బి.హారిక తెలిపారు. ప్రధానమంత్రి మాతృత్వ సురక్ష యోజన పథకం ద్వారా ఈ వైద్య పరీక్షలు నిర్వహించడం జరిగిందని, ఇందులో ముగ్గురు గర్భిణీలకు హై రిస్కు గుర్తించి వారికి తగు టెస్టను చేసి కె.కోటపాడు ఆసుపత్రికి తరలిస్తున్నట్లు తెలిపారు. వైద్య పరీక్షల అనంతరం గర్భిణీలను సమావేశపరిచి వారు తీసుకోవలసిన జాగ్రత్తలు పై వారికి ఆరోగ్య క్లాసులు నిర్వహించి, ఇంటి పరిసర ప్రాంతాలలో శుభ్రంగా ఉంచుకోవాలని, వ్యక్తిగత శుభ్రత మహా ఆరోగ్యమని, భోజనం ముందు చేతులు సబ్బుతో కడుక్కొని భోజనం చేయాలని, కాచి వడబోసిన నీటిని త్రాగటం వలన తరచు రోగాల బారిన పడకుండా ఆరోగ్యంగా జీవించవచ్చు అని ఆమె గర్భిణీలకు తెలిపారు. ఈ కార్యక్రమంలో హెచ్ వి ఎమ్. అర్.సఖి, స్టాఫ్ నర్స్ దేవుడమ్మ, తదితర వైద్య బృందం ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## ఈ పరీక్ష సీజన్‌లో బాదం పప్పుతో ఆరోగ్యంగా ఉండండి

విశాఖపట్నం : ఫిబ్రవరి నెల అనగానే సహజంగా గుర్తుకొచ్చేది పరీక్షలు.. ఇంట్లో పిల్లలు ఉన్నారంటే, ఇక ఆ ఇంట్లో పరీక్షలపై ఆలోచనతోనే గడుపుతుంటారు. పది లేదా పన్నెండో తరగతి పరీక్షలకు హాజరయ్యే పిల్లలుంటే ఆ హడావుడే వేరు. పిల్లలతో పాటు తల్లిదండ్రులు కూడా హైరానా పడతూ ఉంటారు. పరీక్షా సీజన్లో విద్యార్థులు వారి ఆరోగ్యంపై శ్రద్ధ కోల్పోవడం చూస్తూ ఉంటాం. ఈ సమయంలోనే తల్లిదండ్రులు వారి ఆరోగ్యంపై ద ృష్టి సారించాల్సిన అవసరం ఉంది. పరీక్షలకు సన్నద్ధమయ్యే పిల్లలు అధిక ఒత్తిడికి గురవుతూ ఉంటారు. చదివే సమయంలో క్రమపద్ధతిలో విరామం ఇస్తూ ఆరోగ్యకరమైన చిరుతిండిని అందిస్తూ ఉండాలి. ఇది వారి శరీరాన్ని శక్తివంతం చేస్తాయి. పరీక్షా సీజన్లో విద్యార్థులకు ఉపయోగపడే ఒక ఆహార పదార్థం బాదం. బాదంతో స్నాక్ చేసి విద్యార్థులకు అందిస్తే అది ఎంతో మేలు చేస్తోందనడంలో ఎటువంటి సందేహం లేదు. ఆయుర్వేదం, యునాని గ్రంథాలు బాదం తినడం వల్ల మెదడు, నరాల కణజాలాలను పోషిస్తోందని తెలియజేస్తున్నాయి. మేధస్సును కూడా పెంచుతోంది. ఇది పరీక్షా సమయంలో ఎంతో ఉపయోగపడుతుంది. ప్రముఖ బాలీవుడ్ నటి సోహా అలీ ఖాన్ మాట్లాడుతూ పరీక్షలు విద్యార్థులకు చాలా ఒత్తిడితో కూడుకున్న సమయం అన్నారు. ప్రశాంతమైన మనస్సుతో ప్రణాళికాబద్ధమైన విధానంతో ఉండటం అవసరమన్నారు. ఆకలితో అలసిపోయినట్లు అనిపిస్తే ఆరోగ్యకరమైన చిరుతిండి ఉపయోగపడుతుందని తెలిపారు.

## ఎస్సీ ఎస్టీ రిజర్వేషన్లు ఎత్తివేతకు కేంద్రం కుట్ర

**జిల్లాఎస్సీఎస్టీ విజిలెన్స్ అండ్ మోనటరింగ్ కమిటీ సభ్యులు నక్కా చిట్టిబాబు**



కాకినాడ: భారత రాజ్యాంగ నిర్మాత డా.బిఆర్ అంబేద్కర్ ఏర్పాటు చేసినెస్సీ ఎస్టీ రిజర్వేషన్లను కేంద్ర ఎత్తివేసేందుకు కుట్రలు పన్నుతుందని ఈ చర్య భారత రాజ్యాంగాన్ని అవమాన పరచడమేనని జిల్లా ఎస్సీఎస్టీ విజిలెన్స్ మోనటరింగ్‌కమిటీ సభ్యులు నక్కా చిట్టి బాబు ఆరోపించారు.మంగళవారం ఆయన కార్యాలయంలో పాత్రికేయులతో మాట్లాడుతూదేశంలో ఆర్థికంగా, సామాజికంగా వెరుకబడిన ఎస్సీ ఎస్టీ వర్గాల అభ్యున్నతి కోసం డా. బిఆర్ అంబేద్కర్ రిజర్వేషన్లు అమలు చేసారని,అయితే కేంద్ర ప్రభుత్వం వివిధ కారణాలు,సాకుగా చూపించి ఎస్సీఎస్టీ రిజర్వేషన్‌లుఎత్తి వేతకు కుట్రపన్నటం యావత్ ఎస్సీఎస్టీ వర్గాలను అవమానించడమేనన్నారు. దీనిపై పెద్ద ఎత్తున పోరాటం చేస్తామని హెచ్చరించారు.ఎస్సీ ఎస్టీ వర్గాలకు చెందిన నేతలపై అక్కడక్కడ వివక్షత కొనసాగుతుందని ఆవేదన వ్యక్తం చేసారు.కేంద్ర ప్రభుత్వం ఎస్సీ ఎస్టీల సంక్షేమం కోరుతున్నట్లయితే ప్రస్తుత రిజర్వేషన్‌లను యధాప్రకారం కొనసాగించి వారి అభివృద్ధికి సహకరించాలని లేకుంటే రిజర్వేషన్‌ల పరిరక్షణకు భవిష్యత్ కార్యాచరణ రూపొందించి ముందుకు వెళతామని చిట్టిబాబు అన్నారు.ఈసమావేశంలో దళిత నాయకులు డి.కాళీ, సీనియర్ న్యావాది నాగాబత్తుల రాజబాబు తదితరులు పాల్గొన్నారు.

## నేటి యువతకు గ్రంథాలయం అవసరం

కాకినాడ: జిల్లా గ్రంథాలయ సంస్థ ఆద్వర్యంలో పని చేస్తున్నా అన్ని గ్రంథాలయాల్లో నేటి యువతకు అవసరమైన వివిధ రకాల పోటి పరిక్షల సంబంధించిన పుస్తకాలను ఏర్పాటు చేయాలని జిల్లా గ్రంథాలయ సంస్థ పర్సన్ ఇన్ చార్జ్ మరియు జిల్లా జాయింట్ కలక్టర్ -2 జి. రాజకుమారి తెలిపారు.

కలక్టర్ కార్యాలయం జెసి-2 చాంబర్ నందు తుర్పుగోదావరి జిల్లా గ్రంథాలయ సంస్థ 2020-21 సంవత్సరపు బడ్జేట్ సర్వసభ్య సమావేశం జెసి-2 జి.రాజకుమారి అధ్యక్షతన నిర్వహించారు.ఈ సందర్భంగా జెసి -2 మాట్లాడుతూ జిల్లా గ్రంథాలయ సంస్థలో సమస్యలు ఉంటే తన ద ృష్టికి తీసుకురావాలన్నారు.జిల్లాలో పుస్తక పంపిణి కేంద్రాల గురించి సమీక్షిస్తూ చాలా మంది స్పందన కార్యక్రమానికి పుస్తక పంపిణి కేంద్రాలు మరియు పుస్తకాల సంఖ్య పెంచమని అర్జీలు అందిస్తున్నారని ఈ అంశంపై ద ృష్టి పెట్టాలని జిల్లా గ్రంథాలయ కార్యదర్శికి జెసి -2 సూచించారు.

## ఉమర్ ఆలీషా-అమ్మ గొప్పతనం చాటిన గజల్ శ్రీనివాస్ నామొక్క - నాశ్వాస నినాదంతో ప్రతి ఒక్కరు మొక్కలు నాటాలి




కాకినాడ/ పిఠాపురం: అరిష్వడ్వర్గాలను స్థాయి చేసుకోగలిగితే ఆధ్యాత్మిక తత్వం తెలియబడుతుందని పీఠాధిపతి డా॥ఉమర్ ఆలీషా అన్నారు.పీఠం 120వ వార్షిక జ్ఞాన మహాసభలు ముగింపు సందర్భంగా మంగళవారం పీఠం ప్రధాన ఆశ్రమం వద్ద జరిగిన సభలో ఆలీషా సభ్యులకు అనుగ్రహ భాషణ చేసారు. నేటి సమాజంలో మానవుడుప్రతిక్షణం ఆందోళన, అలజడి, ఒత్తిడిలకు లోనవుతూ మానసిక ప్రశాంతతను కోల్పోయి సమాజానికి చేటు కలిగిస్తూ ప్రపంచవినాశనానికి కారకుడవుతాన్నడని తెలిపారు. మానవునిలో అంతర్లీనంగా ఉండే కామ, క్రోధ, లోభ, మోహ, మద, మాత్సర్యంఅనబడే అరిషడ్వర్గాలు అదుపు తప్పడం వల్లే ఈ పరిణామాలు చోటుచేసుకుంటున్నాయని అన్నారు. మానవుడు జన్మించినప్పటి నుండిఅంతము వరకూ ఉండే ఈ అరిషడ్వర్గాలను నిర్మూలించుకోలేమని వాటిని స్థాయి చేసుకోగలిగితే ప్రశాంతమైన జీవనం లభిస్తుందని తద్వారా జన్మసార్ధకతకు మూలమైన ముక్తిని చేరుకునే మార్గం తెలియబడుతుందని తెలిపారు. అరిషడ్వర్గాలను స్థాయి చేసుకోవాలంటే ప్రతివ్యక్తీ చిన్ననాటి నుండీ ఆధ్యాత్మిక, తాత్విక జ్ఞానాన్ని పెంపొందించుకోవాలని అన్నారు. గురువుని ఆశ్రయించి గురుపథంలో పయినించి జ్ఞాన సాధన చేయువారికి ఆత్మతత్వం తెలియబడుతుందన్నారు. ఆధ్యాత్మిక, జ్ఞాన సంపదను పొందిన ప్రతి ఒక్కరూ మరింతమందికి వాటిని అందించి విశ్వమానవ శ్రేయస్సుకు పాటుపడాలని తెలిపారు. భవిష్యత్‌లో కృతిమ మేధాశక్తి మరింత వేగవంతం కాబోతుందని ఆ మేధాశక్తికి ఆధ్యాత్మికత జోడించి లోక కళ్యాణానికి ఉపయోగించాలని పీఠాధిపతి అన్నారు. పర్యావరణ పరిరక్షణలో భాగంగా పీఠం చేపట్టిన "నా మొక్క - నా శ్వాస" కార్యక్రమంలో ప్రతి సభ్యుడూ పాల్గొని తమ వంతుగా ఒక్కో మొక్కను నాటి వాటిని సంరక్షించాలని పిలుపునిచ్చారు. నాటే ప్రతి మొక్కా ఒక్కో ఆక్సిజన్ సిలిండర్‌తో సమానమని అన్నారు.సభకు ముఖ్య అతిథిగా విచ్చేసిన మాజీ మంత్రివర్యులు పైడికొండల మాణిక్యాలరావు మాట్లాడుతూ మానవుడు గురువునుఆశ్రయించి భ్రాంతిశక్తులను తొలగించుకున్నప్పుడు తనలోని పరమాత్మను దర్శించుకోగలుగుతాడని తెలిపారు. ఆధ్యాత్మిక తత్వంతో మానవ జీవితానికి దశ,దిశ నిర్ధేశిస్తూ సంస్కారవంతమైన జీవన విధానాన్ని అందిస్తున్న విశిష్ఠ పీఠం శ్రీ విశ్వ విజ్ఞానవిద్య ఆధ్యాత్మిక పీఠం అని అన్నారు. మాజీ ఎం.ఎల్.సి. నల్లమిల్లి శేషారెడ్డి మాట్లాడుతూ ప్రస్తుతం సమాజంలోని వ్యక్తుల్లో వత్తిడితో కూడుకున్న జీవన విధానం కారణంగా ఆత్మస్థైర్యం సన్నగిల్లుతుందని ఈ లోపంవల్ల సామాన్య వ్యక్తినుండి ఉన్నత స్థాయిలోని వ్యక్తులు కూడా చిన్న సమస్యలకే ఆత్మహత్యలకు పాల్పడుతున్నారని తెలిపారు. సాంకేతిక పురోగతి వైపు పరుగులుపెడుతున్న నేటి యువత ఆధ్యాత్మిక జ్ఞానాన్నికూడ పెంపొందించుకోవాలని అన్నారు. మనిషిని మనీషిగా మార్చేందుకు ఆలీషావంటి పీఠాధిపతులు అందిస్తున్న త్రయీ సాధన వంటి సాధనా మార్గాలను అవలంబించాలని తెలిపారు. మతాలకు, ప్రాంతాలకుఅతీతంగా విశ్వమానవ శ్రేయస్సుకు పాటుపడుతున్న పీఠాధిపతి ఉమర్ ఆలీషా కృషిని కొనియాడారు. ప్రముఖ గజల్ గాయకుడు గజల్ శ్రీనివాస్ మాట్లాడుతూ ప్రతివ్యక్తిలోనూ పరమాత్మను చూడగలిగే స్థితికి తన శిష్యులనుతీసుకువెళ్ళడానికి గురువు నిరంతరం శ్రమిస్తాడని అన్నారు. ఆధ్యాత్మిక జ్ఞానాన్ని అందిస్తున్న ఆశ్రమాన్ని దర్శించుకున్న ప్రతి సభ్యుడు తన ఇంటిని కూడా ఆశ్రమంగా మలచుకోవాలని తెలిపారు. అనంతరం అమ్మ గొప్పతనాన్ని చాటిచెప్పే గజల్స్‌ను సభలో ఆలపించి సభ్యులను మంత్రముగ్ధులను చేసారు.ఈ సందర్భంగా పీఠం రూపొందించిన పలు గ్రంథాలు, పీఠం తత్వం తెలిపే కరదీపికలు మరియు కల్కిభాగవతంపాటల సి.డిని పీఠాధిపతి ఆలీషా అతిథుల సమక్షంలో సభలో ఆవిష్కరించారు. విద్య, వైద్యం, స్త్రీ , శిశు సంక్షేమం, పర్యావరణ పరిరక్షణ, దాతృత్వ విభాగాలతో ఉమర్ ఆలీషా రూరల్ డెవలప్‌మెంట్ ట్రస్ట్ ద్వారా పీఠం నిర్వహిస్తున్న సేవా కార్యక్రమాల వివరాలను ట్రస్ట్ కన్వీనర్ పింగళి ఆనంద్ కుమార్ సభికులకు వివరించారు. అనంతరం పలువురు నిరుపేద మహిళలకు కుట్టు మిషన్లను సభలో అందించారు.

## ప్రపంచంలోని మేటి విశ్వవిద్యాలయాలలో
# గీతం విశ్వవిద్యాలయం

### పూర్వవిద్యార్థుల సమావేశంలో గీతం అధ్యక్షుడు శ్రీభరత్




విశాఖపట్నం: దేశంలోని టాప్ 100 విశ్వవిద్యాలయాలలో ఒకటిగా ప్రస్తుతం స్థానాన్ని సంపాదించుకున్న గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయాన్ని 2040 సంవత్సరం నాటికి ప్రపంచంలోని మేటి విశ్వవిద్యాలయాలలో ఒకటిగా తీర్చిదిద్దడంపై దృష్టి సారించామని గీతం అధ్యక్షుడు ఎమ్.శ్రీభరత్ పేర్కొన్నారు. గీతం నుంచి 1985-89 సంవత్సర కాలంలో విద్యను పూర్తిచేసి వివిధ దేశాలలో కీలక పదవులలో ఉన్న పూర్వవిద్యార్థులతో మంగళవారం తేది:11-2-2020న జరిగిన కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. పరిశ్రమలతో పాటు పూర్వ విద్యార్థుల, విదేశీ విద్యాసంస్థల భాగస్వామ్యంతో గీతం విశ్వవిద్యాలయం ఉన్నత ప్రమాణాలతో కూడిన విద్యను భారతీయ విద్యార్థులకు అందించే ప్రయత్నం చేస్తోందన్నారు. ఇకపై పూర్తి స్థాయిలో పరిశోధనలను ప్రోత్సహించడంతో పాటు అధునాతన కోర్సులలో విదేశీ అద్యాపకులను నియమించే ప్రయత్నంలో ఉన్నామన్నారు. గీతం వైద్య విద్యార్థులకు స్టాన్‌ఫర్డ్ విశ్వవిద్యాలయం నిపుణులు పాఠ్యాలు బోధిస్తారని తెలిపారు. పూర్వవిద్యార్థుల సూచనలను పరిగణనలోకి తీసుకుంటామన్నారు. గీతం వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ కె.శివరామకృష్ణ మాట్లాడుతూ గీతం ప్రగతిలో పూర్వవిద్యార్థుల పాత్ర కీలకమైనదన్నారు. గీతం అద్యక్షుడు ఎమ్.శ్రీభరత్ పర్యవేక్షణలో విశ్వవిద్యాలయం మరింత ప్రణాళికతో ముందుకు సాగుతోందన్నారు. అమెరికాలోని బోస్టన్ కు చెందిన నార్త ఈస్టన్ విశ్వవిద్యాలయం సహకారంతో స్టార్టప్‌ల ప్రోత్సాహంపై దృష్టి నిలిపామన్నారు.

కార్యక్రమంలో రిజిస్ట్రార్ ప్రొఫెసర్ కె.వి.జి.డి.బాలాజీ, విద్యార్థి వ్యవహారాల విభాగం డైరక్టర్ ప్రొఫెసర్ కె.వీరభద్రం, పూర్వవిద్యార్థుల కో-ఆర్డినేటర్ సి.వి.గోపీనాథ్ పాల్గొని ప్రసంగించారు. పూర్వ విద్యార్థులు కుటుంబ సభ్యులతో సహ ఈ కార్యక్రమానికి హాజరకావడం విశేషం కాగా పున:సంగం పేరిట నిర్వహించిన ఈ కార్యక్రమంలో భాగంగా గీతంలోని క్రికెట్ స్టేడియంలో పలు రకాల పోటీలను నిర్వహించారు.

పూర్వవిద్యార్థులు తమ అద్యాపకులను వేధికపైకి అహ్వానించి సన్మానించడంతో పాటు వారితో గల సంబంధాన్ని గుర్తు చేసుకున్నారు.

# ఆలయ, ధర్మ పరిరక్షణకు ప్రజాప్రతినిధులు విస్తృతస్థాయిలో దృష్టిపెట్టాలి

- 400 కోట్లతో శ్రీకాళహస్తి దేవాలయ అభివృద్ధికి మాస్టర్‌ప్లాన్ రూపకల్పన
- ప్రధాన ఆలయానికి భంగం వాటిల్లరాదు
- పురాతన కట్టడాలను యధాస్థానంలో ఉంచాలి
- విశాఖ శ్రీ శారదా పీఠాధిపతులు శ్రీశ్రీశ్రీ స్వరూపానందేంద్ర సరస్వతీ మహాస్వామి



విశాఖపట్నం: ప్రపంచవ్యాప్తంగా పేరొందిన శ్రీకాళహస్తి దేవాలయాన్ని సుమారు 400 కోట్ల రూపాయలు వెచ్చించి అభివృద్ధి పనులను చేపట్టడానికి మాస్టర్‌ప్లాన్ రూపొందించడం పట్ల విశాఖ శ్రీ శారదా పీఠాధిపతులు జగద్గురు శంకరాచార్య సంప్రదాయ శ్రీ శ్రీ శ్రీ స్వరూపానందేంద్ర సరస్వతీ మహాస్వామి ఆనందం వ్యక్తం చేశారు. చినముషిడివాడ విశాఖ శ్రీ శారదా పీఠంలో మంగళవారం కాళహస్తి ఎమ్మెల్యే బి.మధుసుధన్ రెడ్డి, కార్యనిర్వాహణాధికారి చంద్రశేఖర్ రెడ్డితో పాటు స్థానిక ఎమ్మెల్యే అదీప్ రాజ్ ఆలయ పండితులు, స్వామి వారిని కలిసి ఆశీస్సులు పొందారు. ఈ సందర్భంగా కాళహస్తి దేవాలయ పవిత్రతకు భంగం వాటిల్లకుండా పురాతన కట్టడాలను యధాస్థానంలో వుంచుతూ విస్త ృతంగా చేపట్టే అభివ ృద్ధి పనులపై సుదీర్ఘంగా స్వామిజితో చర్చించారు. పలు కీలక విషయాలను ఆయన దృష్టికి తీసుకువచ్చారు. హిందూ ధర్మ పరిరక్షణ కోసం రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్‌మోహన్ రెడ్డి చిత్తశుద్ధితో కార్యచరణ రూపొందించడం తమకు ఎంతో స్ఫూర్తిదాయకంగా మారిందని ఎమ్మెల్యేతో పాటు ఆలయ అధికారులు, వైదిక వర్గాలు పేర్కొన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల భాగస్వామ్యంతో పాటు నిధుల కొరత లేని పెద్ద దేవాలయాల నుంచి అవసరమైతే రుణాలు పొంది కాళహస్తి దేవాలయం అభివ ృద్ధి పనులను మాస్టార్ ప్లాన్‌లో రూపొందించే విధంగా పూర్తి చేయడానికి ప్రణాళిక సిద్ధం చేయడం జరిగిందని పేర్కొన్నారు. దీనికి సిద్ధిపీఠంగా పేరొందిన శారదాపీఠం సందర్శన తర్వాతే పూజ్యస్వామి వారి అనుమతితో ముందుకు నడవాలని నిర్ణయించామన్నారు. దీనిలో భాగంగా తొలుత శ్రీ శారదా స్వరూప రాజశ్యామలా అమ్మవారిని దర్శించి, స్వామిజీ ఆశీస్సులు పొందడం తమకు ఎంతో అనుభూతినిచ్చిందని వారు తెలిపారు. దీనికి స్వామిజీ స్పందిస్తూ పలు సూచనలు, సలహాలు, ఆగమ సాంప్రదాయాలు తెలియజేసారు. ప్రజాప్రతినిధులు సైతం భక్తిభావంతో ఆలయ పరిరక్షణ, ధర్మ పరిరక్షణ కోసం విస్తృత స్థాయిలో ద ృష్టి పెడుతుండడం తనకు ఎంతో ఆనందిస్తోందని పేర్కొన్నారు. దీనికి ముందు శివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకుని ఈ నెల 16 తేది నుంచి 25 తేది వరకు జరిగే శ్రీ కాళహస్తీ శ్వర బ్రహ్మోత్సవాలకు పూజ్యస్వామిజీకి ముఖ్య అతిథిగా ఆహ్వాన పత్రిక అందజేశారు.

## 12వ తేదీన రాష్ట్ర కబడ్డీ జట్టు ఎంపిక
### సెట్విస్ సీఈఓ శ్రీనివాస రావు

విశాఖపట్నం : ఫిబ్రవరి మూడవ తేదీ నుండి 16వ తేదీ వరకు హర్యానా రాష్ట్రంలోని రోహతక్ నగరంలో జరుగుతున్న 46వ జూనియర్ జాతీయ స్థాయి కబడ్డీ పోటీల్లో పాల్గొనేందుకు ఈనెల 12వ తేదీన ఉదయం 9 గంటలకు విజయవాడ ఇందిరాగాంధీ మున్సిపల్ కార్పొరేషన్ స్టేడియంలో ఎంపికలు జరుగుతాయని సెట్విన్ సీఈవో ఒక ప్రకటనలో తెలిపారు. ఈ ఎంపికలలో పాల్గొనే అర్హత కలిగిన ప్రతిభావంతుడైన జూనియర్ కబడ్డీ క్రీడాకారులు బాలురు మరియు బాలికలు తమ వయస్సు మరియు గుర్తింపు పత్రాలతో మరియు నాలుగు పాస్‌పోర్ట్ సైజ్ ఫోటోలతో హాజరు కావలసిందిగా ఆయన కోరారు.

# మహిళలకు అండగా మేముసైతం..
### మహిళలకు భరోసా కల్పిస్తున్న శిక్షణ కేంద్రాలు .... నగర సీపీ ఆర్.కె. మీనా



విశాఖ సిటీ: మహిళలకు అండగా మేము సైతం అన్నట్లుగా పోలీస్ శాఖ బరోసా కల్పిస్తు అవగాహన సదస్సులు నిర్వహిస్తునామని విశాఖ పోలీస్ కమిషనర్ ఆర్ .కే మీనా పెర్కొన్నారు .

ఈమేరకు సూర్య బాగ్ వద్ద దిశ పోలీస్ శిక్షణ కేంద్రాన్ని మంగళవారం మద్యాహ్నం ఆయన ప్రారంబించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు మహిళా రక్షణకు చేపట్టిన చట్టాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

మహిళా రక్షణకు కేంద్ర రాష్ట్ర ప్రబుత్వాలు కఠిన మైన చట్టాలు తీసుకు వచ్చాయని గుర్తు చేసారు . అందులో బాగంగా తక్షణ సహాయానికి రూపొందించిన దిశ యాప్ ను తప్పక మహిళలు వినియోగించాలని కోరారు . కార్యక్రమంలో డిసిపి -2 బిల్లా ఉదయ్ భాస్కర్, ఎసిపి ప్రేమ్ కాజల్, డిసిపి-క్రైమ్స్, విశాఖపట్నం సిటీ. .ఎం. రజని, ఎడిసిపి, సిటీ స్పెషల్ బ్రాంచ్, విశాఖపట్నం సిటీ కె. శ్రీనివాస రావు, తదితరులు పాల్గొన్నారు.

# క్రీడలతో శారీరక దారుడ్యం
### వైసీపీ నగర అధ్యక్షులు వంశీకృష్ణ శ్రీనివాస్



శ్రీ సాయి విజ్ఞాన్ హై స్కూల్ సీతమ్మపేట బ్రాంచ్‌లో అన్నుల్ స్పోర్ట్ మీట్‌ను డియల్‌బి గ్రౌండ్‌లో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వైసీపీ నగర అధ్యక్షులు వంశీకృష్ణ శ్రీనివాస్ ముఖ్య అతిథిగా పాల్గొని క్రీడా పోటీలను ప్రారంభించారు. వంశీకృష్ణ శ్రీనివాస్ మాట్లాడుతూ శరీరానికి, ఆరోగ్యానికి ఎంతో మేలు క్రీడలు ద్వారా సాధ్యం అని అన్నారు.

కార్యక్రమంలో సానబోయిన సురేష్, వాసు, విద్యార్థులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## సీఎంఆర్ షాపింగ్ మాల్, గుంటూరు బంపర్ డ్రా విజేతకు
# మారుతీ ఆల్టో బహుమతి ప్రదానోత్సవం




గుంటూరు: సి.ఎం.ఆర్. యాజమాన్యం లక్ష్మీపురం గుంటూరులో సంక్రాంతి కానుకగా 50 లక్షల రూపాయల విలువైన బహుమతులు ప్రకటించి ఈ సెలబ్రేషన్స్‌ను డిసెంబరు 1వ తేదీ నుండి జనవరి 15 వరకు నిర్వహించటం జరిగింది. ఈ సెలబ్రేషన్స్‌లో భాగంగా ప్రతిరోజూ గంట గంటకు డ్రా తీసి బహుమతులు అందచేయటం జరిగింది. ఇందులో భాగంగా టి.వి.లు వాషింగ్ మెషిన్లు, మైక్రో వోవెన్స్, ఎలక్ట్రానిక్ కుక్కర్స్, వెట్ గ్రైండర్లు, మిక్సర్ గ్రైండర్లు, డిన్నర్ సెట్లు రైస్ కుక్కర్లు గంట గంటకు బహుమతుల రూపంలో అందచేయటం జరిగింది. అదేవిధంగా వీక్లీ మెగా డ్రా విజేతలకు యమహా ఫ్యాషినో స్కూటీలు అందచేయటం జరిగింది.

బంపర్ డ్రా విజేతకు బహుమతి ప్రదానం 11-2-2020 (మంగళవారం) సాయంత్రం 4 గంటలకు లక్ష్మీపురం గుంటూరు సి.ఎం.ఆర్. షాపింగ్ మాల్ ప్రాంగణంలో చల్లా అనురాధ - గుంటూరు మున్సిపల్ కమిషనర్, మాణిక్యవేలు - త్రిపుల్ ఎక్స్ డిటర్జెంట్ సోప్స్ అధినేత ముఖ్య అతిథులుగా హాజరై బంపర్ డ్రా విజేత అయిన గుంటూరుకు చెందిన అవ్వారి వెంకట గాయత్రికి మారుతి ఆల్టో కారు ప్రదానం చేయటం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సి.ఎం.ఆర్. సంస్థ మన గుంటూరులో ఇటువంటి కార్యక్రమం చేపట్టటం చాలా ఆనందంగా ఉందన్నారు. అదేవిధంగా విజేతలకు శుభాకాంక్షలు తెలపటం జరిగింది.

# మైరాన్ హోమ్స్‌తో సొంతింటికల నెరవేర్చుకోండి

- అందుబాటు ధరలో సొంతిల్లు
- సంస్థ చైర్మన్ అండ్ యం.డి. డా. ఎం.యువరాజ్




విశాఖ సిటీ : విశాఖ నగరంలో అన్ని హంగులతో కూడిన ఇల్లు అందుబాటు దరలతో సొంత ఇంటి కల నెరవేర్చుకోవాలను కునే వారు మైరాన్ హోమ్స్‌ను ఆశ్రయించవచ్చని సంస్థ చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరక్టర్ డాక్టర్ ఎం.యువరాజ్ అన్నారు. సీతమ్మధారలో ఉన్న మైరాన్ హోమ్స్ కార్యాలయంలో సోమవారం విలేకరుల సమావేశంలో డాక్టర్ ఎం.యువరాజ్ మాట్లాడుతూ తిరుపతి, హైదరాబాద్ నగరాల్లో తమ సంస్థ ప్లాట్లు అనుకున్న సమయానికి కష్టమర్లకు అందించి అందరి మన్ననలు పొందిందన్నారు. రియల్ ఎస్టేట్ ఫాస్టెస్ట్ గ్రోయింగ్ అవార్డు అందుకుని తక్కువ సమయంలో అధిక ప్లాట్లు విక్రయించిన ఘనత మైరాన్ హోమ్స్‌కు దక్కుతుందన్నారు. ఇపుడు విశాఖలో సంస్థ కార్యకలాపాలు ప్రారంభించడం గర్వంగా ఉందన్నారు. బోగాపురం వద్ద తొలి వెంచర్‌ను ఆదివారం ప్రారంభించామని, 40 ప్లాట్లు ఒకే రోజు బుక్ అవడం సంతోషంగా ఉందన్నారు.

అన్ని రకాల హంగులు, అండర్ గ్రౌండ్ డ్రైనేజ్, విశాల రహదారులు, నాణ్యమైన ప్లాట్లు, అత్యుత్తమ వసతులతో అందిస్తామన్నారు. సొంత ఇల్లు పొందాలనుకునే వారు తమ సంస్థను ఆశ్రయించవచ్చన్నారు. త్వరలో ఆనందపురంలో నూతన వెంచర్‌ను ప్రారంభిస్తామన్నారు.

ఈ సమావేశంలో మైరాన్ హోమ్స్ సంస్థ వైస్ ప్రెసిడెంట్ వేణుగోపాల రాజు, చీఫ్ ఆపరేషన్స్ ఆఫీసర్ వేణుశర్మ తదితరులు పాల్గొన్నారు.

## పరిపాలనా రాజధానిగా మారనున్న విశాఖను కాలుష్య రహిత నగరంగా మార్చాలి
### పేపర్స్ లెయిడ్ ఆన్ టేబుల్ కమిటీ చైర్మన్ వై. వి.బి.రాజేంద్ర ప్రసాద్



సిరిపురం: ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రానికి త్వరలో పరిపాలనా రాజధానిగా మారనున్న విశాఖను కాలుష్య రహిత నగరంగా మార్చాలని కమిటీ ఛైర్మన్ వై.వి.బి.రాజేంద్ర ప్రసాద్ అన్నారు. విఎంఆర్డిఏ ఆర్థిక , అభివృద్ధి కార్యక్రమాలపై రాము సూర్య రావు, ఇల్లా వేంకటేశ్వర రావు సభ్యులుగా గల పేపర్స్ లెయిడ్ ఆన్ టేబుల్ కమిటీ మంగళవారం విఎంఆర్డిఏ కార్యలయంలో సమీక్షించింది.

మెట్రోపాలిటన్ కమిషనర్ పి.కోటేశ్వర రావు ఆర్థికపరమైన అంశాలపై పవర్ పాయింట్ ద్వారా కమిటీ సభ్యులకు విఎంఆర్డిఏ ప్రతి సంవత్సరం సాధారణ సంవత్సరీక లెక్కల వివరాలను ఏ.జి ఆడిట్ చేసిన పిదప చట్ట సభల సమాచారం కోసం సమర్పించడం జరుగుతోందని తెలిపారు. కమిటీ ఛైర్మన్ రాజేంద్ర ప్రసాద్ మాట్లాడుతూ విశాఖపట్నం లో అనేక పరిశ్రమల నుండి కాలుష్యం వెలువడుతోందని, దానిని నివారించడానికి పచ్చదనాన్ని పెంపొందించాలని సూచించారు. సభ్యులు సూర్య రావు, వేంకటేశ్వర రావు లు మాట్లాడుతూ విశాఖ లో పచ్చదనాన్ని పెంచేందుకు ప్రజల తో పాటు స్వచ్ఛంద సంస్థలను కూడా భాగస్వామ్యం చేయాలని కోరారు. ఫ్లైఓవర్ పనులు వేగవంతం అవుతున్నాయని కమిషనర్ తెలిపారు ఈ కార్యక్రమంలో విఎంఆర్డిఏ అదనపు కమిషనర్ డా.మనాజిర్ జిలానీ సామూన్ సెక్రెటరీ శ్రీనివాస్, ఎస్.ఈ రామ్మోహన్ రావు, ఎస్టేట్ అధికారి లక్ష్మణ మూర్తి, చీఫ్ అక్కౌంట్స్ అధికారి హరిప్రసాద్, తదితరులు హాజరైనారు.

## నేడు ప్రధానమంత్రితో భేటీ

తాడేపల్లి : ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి బుధవారం ఢిల్లీ వెళ్లనున్నారు. బుధవారం ఉదయం రాష్ట్ర మంత్రిమండలి సమావేశం జరగనుంది. ఆ సమావేశం ముగిసిన అనంతరం మధ్యాహ్నం 12.30 గంటలకు సీఎం జగన్ ఢిల్లీ బయలుదేరుతారు. మధ్యాహ్నం 3 గంటలకు ఢిల్లీ చేరుకుంటారు. ఢిల్లీ పర్యటనలో భాగంగా సాయంత్రం ప్రధాని నరేంద్ర మోదీని కలుస్తారు. రాష్ట్రానికి సంబంధించిన పెండింగ్ అంశాలను ప్రధానమంత్రి దృష్టికి తెస్తారని అధికార వర్గాల సమాచారం. కేంద్ర బడ్జెట్‌లో రాష్ట్రానికి సంబంధించి ప్రాజెక్టులకు తగిన కేటాయింపుల జరపని విషయాన్ని ప్రధాని దృష్టికి తేనున్నారు. అలాగే, రాష్ట్రానికి ప్రత్యేక హోదా కల్పనతో పాటు విభజన చట్టంలో పేర్కొన్న అంశాలను మరోసారి ప్రధానితో చర్చించనున్నట్టుగా సమాచారం. అనంతరం రాత్రి 7 గంటలకు సీఎం వైఎస్ జగన్ ఢిల్లీ నుంచి తిరుగు పయనమవుతారు. రాత్రి 9.40 గంటలకి ఆయన తాడేపల్లి నివాసానికి చేరుకోనున్నారు.

VIJAYABHANU - Visakhapatnam
Editor : B. Chandra Sekhar, Printed and Published by him on behalf of **VIJAYABHANU PUBLICATIONS PVT. LTD.,** Published and Printed at **VIJAYABHANU PRESS,** D.No. 9-3-17, Pithapuram Colony, Visakhapatnam - 530 003.
R.N.I. No. 32157/77. Postal Regd. No. J/VM-RNP/32 ⋆ Phone : 2564353, Fax : 0891-2569004 ⋆ e-mail: vijayabhanudaily@gmail.com